మీరు సంకల్పం తీసుకున్నప్పు డ ల్లా, 'నాకు ఇది కావాలి లేదా దీని కంటే మంచిది ఏదైనా కావాలి' అని ప్రార్థించాలి. ప్రకృతి మనకంటే చా లా తెలివైనది మరియు మీకు ఉత్త మమైన దానిని ఇవ్వాలనుకుం టుంది. మీ దృష్టి సంకుచితంగా మరియు పరిమితంగా (కేవలం మీ వ్యక్తిగత ఉద్దేశాలకు మాత్రమే) ఉ న్నప్పుడు, ఇదే నాకు ఉత్తమమై న ది అని మీరు భావిస్తారు. కానీ వి శ్వానికి మీకంటే బాగా తెలుసు. మీ రు దానికంటే మంచి దానికి అర్హులై తే, అది మీకు ఖచ్చితంగా దానినే ఇస్తుంది.

- గురు దేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ




www.prajadeevena.com

ప్రజా దీవెన

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 11 | సంచిక : 70 | శనివారం | 10 జనవరి 2026 | పేజీలు : 04 వెల ' 5


# సయోధ్యతోనే సమస్యలకు పరిష్కారం

## ఉమ్మడి రాష్ట్రంలో ప్రాజెక్టులకు అడ్డం పడకండి



- జలవివాదాలతో రాజకీయ ప్రయోజనం కోరుకోం
- సమస్యలను మనమే కలిసి పరిష్కరించుకుందాం
- ఏపీ సీఎం చంద్రబాబుకు సీఎం రేవంత్ సూచన
- కృష్ణా జలాలపై ఏపీతో చర్చలకే ప్రాధాన్యం
- రావిర్యాలలో సుజెన్ మెడికేర్ ప్రారంభోత్సవం

రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదాలు ఉండకూడదనే కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా నీళ్ల సమస్యను పరిష్కరించు కోవాలని చెప్పారు. కోర్టుల్లో కాకుండా.. మన సమస్యలను మనమే పరిష్కరించుకుందామని విజ్ఞప్తి చేశారు. రంగారెడ్డి జిల్లా రావిర్యాలలో సుజెన్ మెడికేర్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్ మాట్లాడుతూ నీళ్ల సమస్యపై స్పందించారు.

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** జల వివాదం విషయంలో రాజకీయ ప్రయోజనం పొందాలని తమ ప్రభుత్వం ప్రయత్నించడం లేదని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ మాట్లాడుతూ నీళ్ల సమస్యపై స్పందించారు. జల వివాదం విషయంలో రాజకీయ ప్రయోజనం పొందాలని తమ ప్రభుత్వం ప్రయత్నించడం లేదని స్పష్టం చేశారు. పంచాయితీ కావాలా.. నీళ్లు కావాలా.. అని నన్ను అడిగితే తెలంగాణకు నీళ్లే కావాలని చెబుతా. వివాదాలు కావాలా.. పరిష్కారం కావాలా.. అని అడిగితే పరిష్కారం కావాలని చెబుతా.

మిగతా 2 లో



## ఫిబ్రవరి 1న కేంద్రపద్దుకు సిద్ధం

- తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం
- 29న ఆర్థిక సర్వే ప్రవేశ పెట్టనున్న కేంద్రం
- యధావిధిగా ఫిబ్రవరి1ననే బడ్జెట్ ప్రసంగం

.. వివరాలు 3లో

## నష్ట నివారణ చర్యలకు నిర్ణయం

- గుర్తింపు పొందిన సంస్థలకే తయారీ పనులు
- గతేడాది ప్రమాదాలతో కేంద్రం నిర్ణయం

.. వివరాలు 3లో

## ఆపరేషన్ కగార్‌తో అన్నలు ఆగమాగం

పోలీస్ అధికారులకు లొంగిపోయిన మరో 63మంది

.. వివరాలు 3లో



## ఉర్దూ వర్సిటీ జోలికొస్తే ఊరుకునేది లేదు

- కాంగ్రెస్ ప్రభుత్వానికి కేటీఆర్ హెచ్చరిక

మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ భూములపై రేవంత్ సర్కార్ కుట్రల నేపథ్యంలో కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. దేశంలో మైనార్టీల సంరక్షకుడినని చెప్పుకునే రాహుల్ గాంధీ.. ఉర్దూ యూనివర్సిటీ భూములను అన్యాక్రాంతం చేయడమే కాపాడటమా అని ప్రశ్నించారు.

3



## గోట్ బ్లడ్‌తో ప్లేట్ లెట్స్ రెడీ

### మేక రక్తం సేకరిస్తున్న మటన్ షాపుపై కేసు నమోదు

2

ఈ నెల 4న నాగారంలోని మటన్ షాపుపై పోలీసులు దాడులు చేయగా, 130 ప్యాకెట్ల మేకల రక్తం లభించింది. అయితే ఈ రక్తాన్ని కాచిగూడలోని సీఎన్‌కే ఇంపోర్ట్స్ అండ్ ఎక్స్‌పోర్ట్స్ సంస్థకు తరలించి.. అక్కడి నుంచి లేబొరేటరీల్లో ప్లేట్‌లెట్ల తయారీకి వినియోగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## గ్లోబల్ గమ్యస్థానంగా తెలంగాణ

- 2047 లక్ష్యంగా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ
- క్యూర్-ప్యూర్-రేర్‌తో డెవలప్‌మెంట్ మోడల్
- గ్లోబల్ ఫ్యూచర్ సిటీగా హైదరాబాద్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2

## హైవే ప్రయాణంలో హైదరాబాద్

### ఊరిబాట పట్టిన పట్టణ ప్రజలు.. బస్టాండ్లు, రైల్వేస్టేషన్ల వద్ద రద్దీ విజయవాడ రహదారిలో బారులు తీరిన వాహనాలు



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** తెలంగాణలో పాఠశాలలు, కళాశాలలకు సంక్రాంతి సెలవులు ప్రకటించిన నేపథ్యంలో హైదరాబాద్ లో నివసిస్తున్న కుటుంబాలు పెద్ద సంఖ్యలో సొంతూళ్లకు పయనమవుతున్నాయి. ఉదయం నుంచే సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి స్టేషన్లకు ప్రయాణికులు పోటెత్తారు. సికింద్రాబాద్ స్టేషన్ అయితే పూర్తిగా రద్దీతో నిండిపోయింది. లగేజీలు, పిల్లలు, పెద్దలతో జనసంద్రం కనిపించింది. ఈ రద్దీని ముందుగానే అంచనా వేసిన దక్షిణ మధ్య రైల్వే ఇప్పటికే 150 స్పెషల్ ట్రైన్లను అనౌన్స్ చేసింది. ముఖ్యంగా విశాఖపట్నం, విజయవాడ, కాకినాడ, తిరుపతి వంటి ఏపీ ప్రాంతాలకు డిమాండ్ ఆకాశాన్నంటడంతో అదనపు సర్వీసులు ఏర్పాటు చేశారు. సికింద్రాబాద్ స్టేషన్ పై ఒత్తిడి తగ్గించేందుకు... జనవరి 7 నుంచి 20 వరకు 27 ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హైటెక్ సిటీ, చర్లపల్లి స్టేషన్లలో తాత్కాలిక హాల్ట్ కల్పించారు.



## ఆలోపు డీజీపీ నియామకం పూర్తి

- నియామకంపై సవాల్ పిటిషన్ కొట్టివేత

.. వివరాలు 2లో



## శబరిమల ప్రధాన పూజారి అరెస్టు

శబరిమల బంగారం తాపడాల కేసులో కీలక పరిణామం

.. వివరాలు 4లో

## బెంగాల్ భగభగ



4

- ఈడీ చర్యలపై మమతా నిరసన ప్రదర్శన
- మమతా బెనర్జీ తీరుపై మండిపడ్డ బీజేపీ
- విచారణకు అడ్డుపడడంపై సుప్రీంలో ఈడీ పిటిషన్

ఇండియన్ పొలిటికల్ యాక్షన్ కమిటీ , దాని సహ వ్యవస్థాపకుడు ప్రతీక్ జైన్‌పై ఈడీ దాడుల వ్యవహారం రచ్చకెక్కింది. దీనిపై శుక్రవారం నాడు కేంద్రం, పశ్చిమబెంగాల్ ప్రభుత్వం మధ్య ఘర్షణ మరింత తీవ్రమైంది. అవినీతిలో కూరుకుపోయారంటూ తనపై బీజేపీ చేస్తున్న ఆరోపణలు, ఈడీ చర్యలపై ముఖ్యమంత్రి మమతాబెనర్జీ.. కోల్‌కతా రోడ్లపైకి వచ్చి భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు.

## మిర్యాలగూడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

- డీసీఎం, సిమెంట్ ట్యాంకర్ ఢీకొనడంతో ముగ్గురు మృతి



## గుజరాత్‌లో భూకంపం

- ఏకంగా 12 మార్లు కంపించిన భూమి
- భయంతో పరుగులు తీసిన జనాలు



3




# ఆపరేషన్ కగార్‌తో అన్నలు ఆగమాగం

## పోలీస్ అధికారులకు లొంగిపోయిన మరో 63మంది

**ప్రజా దీవెన, రాయ్‌పూర్ :** ఆపరేషన్ కగార్‌తో మావోయిస్టులకు వరుసగా ఎదురు దెబ్బలు తగులు తున్నాయి. తాజాగా ఛత్తీస్‌గఢ్ దంతెవాడ జిల్లాలో పోలీస్ ఉన్నతాధికారులు ఎదుట 63 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో 18 మంది మహిళా మావోయిస్టులు ఉన్నారు. పశ్చిమ బస్తర్ డివిజన్ కమిటీ కార్యదర్శి మోహన్ కడ్తీ.. తన భార్యతో కలిసి పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ సందర్భంగా తమ వద్ద ఉన్న ఆయుధాలను పోలీసులకు మావోయిస్టులు అప్పగించారు. లొంగిపోయిన మొత్తం మావోయిస్టులపై రూ. కోటి రివార్డు ఉందని పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన లోన్ వర్రాటు (ఇంటికి తిరిగి రండి) ప్రచారంలో భాగంగా వీరంతా లొంగిపోయి నట్లు పోలీసులు తెలిపారు. మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులను శాశ్వతంగా నిర్మూలిస్తామని కేంద్ర ప్రకటించింది. అందుకోసం ఆపరేషన్ కగార్‌ను అమలు చేస్తోంది. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో దాదాపుగా మావోయిస్టుల ప్రభావం పూర్తిగా తగ్గిపోయింది. చివరకు ఛత్తీస్‌గఢ్‌లో వారి ప్రభావం కొంత మేర ఉంది. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో పోలీసులు, భద్రతా బలగాలు సంయుక్తంగా మావోయిస్టుల ఎరివేతకు నిరంతరాయంగా కూంబింగ్ నిర్వహిస్తున్నారు. దాంతో వరుస ఎన్‌కౌంటర్లు చోటు చేసుకుని.. వందలాది మంది మావోయిస్టులు మరణించారు. అలాగే వేలాది మంది మావోయిస్టులు ఇప్పటికే ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. ఇలా లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం గతంలో ప్రకటించిన రివార్డులను అందజేస్తోంది. అదీకాక.. మావోయిస్టులు లొంగిపోయి జన జీవన స్రవంతిలో కలవడం ద్వారా దేశాభివృద్ధిలో భాగం కావాలంటూ ప్రధాని మోదీతోపాటు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ప్రభుత్వం చేపట్టిన కూంబింగ్‌లో పలువురు అగ్రనేతలు ఎన్‌కౌంటర్‌కాగా.. కీలక నేతలు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు.

# ఆలోపు డీజీపీ నియామకం పూర్తి

## నియామకంపై సవాల్ పిటిషన్ కొట్టివేత

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. డీజీపీ నియామక ఉత్తర్వులను సస్పెండ్ చేయాలన్న పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా శివధర్‌రెడ్డిని డీజీపీగా నియమించారంటూ హైదరాబాద్‌కు చెందిన సామాజిక కార్యకర్త టి.మధన్‌గోపాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఈరోజు విచారణ జరిగింది. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం డీజీపీ నియామక ఉత్తర్వులపై స్టే విధించడానికి నిరాకరించింది.రెగ్యులర్ ప్రాసెస్‌ను 4 వారాల్లో పూర్తిచేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. పూర్తిస్థాయి డీజీపీ నియామకం కోసం యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఙఖాఅ) ప్రక్రియను నాలుగు వారాల్లో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. యూపీఎస్‌సీకి పంపిన తర్వాత కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి సూచిస్తూ.. తదుపరి విచారణను హైకోర్టు ఫిబ్రవరి 5కు వాయిదా వేసింది.

# గోట్ బ్లడ్‌తో ప్లేట్ లెట్స్ రెడీ

## మేక రక్తం సేకరిస్తున్న మటన్ షాపుపై కేసు నమోదు

**ప్రజా దీవెన, మేడ్చల్ :** జంతువుల నుంచి రక్తం సేకరణ వ్యవహారంలో పోలీసులు కేసు నమోదు చేశారు. ఘట్‌కేసర్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ వాణి ఫిర్యాదు మేరకు కీసర పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. మూగజీవుల నుంచి రక్తం తీసేందుకు ఎలాంటి అనుమతి పొందలేదని పోలీసులు గుర్తించారు. సోను మటన్ అండ్ చికెన్ షాప్‌పై కేసు నమోదు చేశారు పోలీసులు. ఈ వ్యవహారంపై వెటర్నరీ అధికారులు ఇచ్చిన నివేదికను జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ పరిశీలించారు. కాగా.. సోను మటన్ షాప్‌లో జీవించి ఉన్న మేక నుంచి రక్తం సేకరించిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ నెల 4న నాగారంలోని సోను మటన్ షాపుపై కీసర పోలీసులు దాడులు చేయగా.. 130 ప్యాకెట్ల మేకల రక్తం లభించింది. మేకల నుంచి రక్తాన్ని సేకరిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే ఈ రక్తాన్ని కాచిగూడలోని సీఎన్‌కే ఇంపోర్ట్స్ అండ్ ఎక్స్‌పోర్ట్స్ సంస్థకు తరలించి.. అక్కడి నుంచి లేబొరేటరీల్లో ప్లేట్‌లెట్ల తయారీకి వినియోగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ 'గోట్ బ్లడ్ మాఫియా' ఎలాంటి వైద్య ప్రమాణాలూ పాటించకుండా మేకలు, గొర్రెల నుంచి అక్రమంగా రక్తం సేకరించి, దాన్ని ప్లేట్‌లెట్ల తయారీకి తరలిస్తుండటం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది.

# నటుడు నవదీప్‌కు హైకోర్టులో ఊరట

## డ్రగ్స్ కేసును కొట్టేసిన తెలంగాణుని న్యాయస్థానం



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** టాలీవుడ్ యంగ్ హీరో నవదీప్‌నకు హైకోర్టులో భారీ ఉపశమనం కలిగింది. అతడిపై నమోదైన డ్రగ్స్ కేసును తెలంగాణా న్యాయస్థానం కొట్టివేసింది. నవదీప్ వద్ద డ్రగ్స్ ఉన్నట్టు ఎలాంటి ఆధారాలు లభించలేదనే ఆయన తరఫు న్యాయవాది వెంకట సిద్దార్థ్ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం.. ఈ కేసును కొట్టివేస్తున్నట్టు పేర్కొంది. దీంతో ఈ యంగ్ హీరోకు పూర్తిస్థాయిలో ఉపశమనం లభించినట్టైంది. కొద్ది నెలల క్రితం.. హైదరాబాద్‌లో వెలుగులోకి వచ్చిన డ్రగ్స్ కేసులో హీరో నవదీప్ పేరు వినిపించడంతో ఆయన డ్రగ్స్ తీసుకున్నట్టు గతంలో వార్తలు వచ్చాయి. అందులో భాగంగా.. గుడిమల్కాపూర్‌లో నమోదైన కేసులో ఎఫ్ఐఆర్‌లో అతడి పేరు నమోదైంది. ఈ ఆరోపణలపై నవదీప్ ఘాటుగా స్పందించారు. తనకు, డ్రగ్స్‌కు ఎలాంటి సంబంధం లేదని అతను వాపోయాడు. ఈ నేపథ్యంలోనే తనను అరెస్ట్ చేయొద్దంటూ అతను గతంలో తెలంగాణా హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. అప్పట్లో ఈ పిటిషన్ను విచారించిన న్యాయస్థానం.. అరెస్ట్ చేయకూడదని ఆదేశాలు జారీ చేసింది. తాజాగా ఈ కేసుపై మరోసారి విచారణ చేపట్టింది న్యాయస్థానం. నవదీప్ పేరును కేవలం ఎఫ్ఐఆర్‌లోనే చేర్చారని.. అతను డ్రగ్స్ తీసుకున్నట్టు ఆధారాలేవీ లేవని స్పష్టం కావడంతో ఈ కేసును కొట్టివేసింది.

# గ్లోబల్ గమ్యస్థానంగా తెలంగాణ

- 2047 లక్ష్యంగా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ
- క్యూర్-ఫ్యూర్-రేర్‌తో డెవలప్‌మెంట్ మోడల్
- గ్లోబల్ ఫ్యూచర్ సిటీగా హైదరాబాద్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** హైదరాబాద్ నగరం నేడు ప్రపంచ స్థాయి నగరాలతో పోటీ పడుతోందంటే అది గత మూడు దశాబ్దాల నిరంతర శ్రమ ఫలితమేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. జర్మన్ టెక్నాలజీతో దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద ఐవీ ఫ్లూయిడ్స్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేసిన సుజెన్ మెడికేర్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌లో భాగంగా ఇటువంటి తయారీ యూనిట్లు రావడం రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం క్యూర్ , ప్యూర్ , రేర్ అనే మూడు విభాగాలుగా అభివృద్ధి ప్రణాళికను రూపొందించినట్లు సీఎం తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా ఇప్పటికే తెలంగాణ పాలసీ డాక్యుమెంట్‌ను విడుదల చేశామని, 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దడమే తమ అంతిమ లక్ష్యమని ఆయన ప్రకటించారు. ప్రస్తుతం దేశంలో ఉత్పత్తి అవుతున్న బల్క్ డ్రగ్స్‌లో 40 శాతం వాటా తెలంగాణదేనని, ఫార్మా రంగంలో ప్రపంచమే మన వైపు చూసేలా ఎదుగుతున్నామని గర్వంగా చెప్పారు. ప్రపంచ నగరాలతో హైదరాబాద్ పోటీ పడుతోంది. సుజెన్ మెడికేర్ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తోంది. పెట్టుబడులకు లాభం వచ్చేలా ప్రభుత్వ ప్రణాళికలు ఉన్నాయి. ప్రపంచ స్థాయి దేశాలతో తెలంగాణ పోటీపడేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం మన రాష్ట్రంలో ఉంది. పెద్ద కంపెనీలకు సీఈవోలుగా ఉన్నది మన దేశం వాళ్లే అని సీఎం అన్నారు. రాజకీయ వివాదాల కంటే సమస్యల పరిష్కారానికే తాము ప్రాధాన్యత ఇస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు సృష్టించవద్దని, అడ్డంకుల వల్ల కేంద్ర నిధులు రాక రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని ఆయన పేర్కొన్నారు.తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలన్నా, నీటి సమస్యలు తీరాలన్నా ఏపీతో పాటు కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర వంటి పొరుగు రాష్ట్రాల సహకారం అవసరమని, అందుకే తాము వివాదాల కంటే సామరస్యపూర్వక చర్చలకే మొగ్గు చూపుతామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా ప్రజల , రైతుల ప్రయోజనాల కోసమే తమ ప్రభుత్వం ఆలోచిస్తుందని ఆయన హామీ ఇచ్చారు.యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం ద్వారా నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా ప్రైవేట్ రంగ పెట్టుబడులను ఆహ్వానిస్తున్నట్లు సీఎం తెలిపారు. రాబోయే పదేళ్లలో హైదరాబాద్‌లోని 'ఫ్యూచర్ సిటీ'లో నివసిస్తున్నామని ప్రతి ఒక్కరూ గర్వంగా చెప్పుకునేలా నగరాన్ని అభివృద్ధి చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జర్మనీ, జపాన్, సౌత్ కొరియా వంటి దేశాలతో పోటీ పడుతూ తెలంగాణను గ్లోబల్ డెస్టినేషన్‌గా మార్చడమే తమ సంకల్పమని రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.

# సయోధ్యతోనే సమస్యలకు పరిష్కారం

మొదటి పేజీ తరువాయి



మన సమస్యలను మనమే సామరస్యంగా పరిష్కరించుకుందాం. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఈ వేదికగా ఓ విజ్ఞప్తి చేస్తున్నా. కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు పెట్టకండి. ఇలా అడ్డంకులతో కేంద్ర ప్రభుత్వం నిధులు రావడం లేదన్నారు. రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోంది. మేం వివాదాలు కోరుకోవడం లేదు. పరిష్కారం కోరుకుంటున్నాం అని అన్నారు. రాజకీయ ప్రయోజనాలు కాదు.. ప్రజల ప్రయోజనాలు కోసం ఆలోచిస్తున్నాం. తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలంటే పక్క రాష్ట్రం సహకారం ఉండాలి. రెండు రాష్ట్రాలు పరస్పరం సహకరించుకుంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయి. ఏపీ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు.. ఏ రాష్ట్రమైనా సరే మేం వివాదాలు కోరుకోవడం లేదు. ఈ విషయంలో ఏపీ సర్కారు ఒక్క అడుగు ముందుకు వేస్తే.. తెలంగాణ 10 అడుగులు ముందుకు వేస్తుందని సీఎం హామీ ఇచ్చారు. ఈ మేరకు కృష్ణా నది జల వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నీళ్ల వివాదం ముసుగులో రాజకీయ లబ్ది పొందాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి లేదని, రాజకీయాలకు అతీతంగా సమస్యల పరిష్కారం కోసం అందరూ సహకరించాలని పార్టీలను విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. మన సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుందామని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ వేదికగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేస్తూ.. కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులకు అడ్డంకులు పెట్టవద్దని కోరారు. అడ్డంకుల వల్ల కేంద్ర ప్రభుత్వ నిధులు రావడం లేదని, రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము వివాదం కోరుకోవడం లేదని.. పరిష్కారమే కోరుకుంటున్నామని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాలు కాదని.. ప్రజలు, రైతుల ప్రయోజనాల కోసమే ఆలోచిస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టీకరించారు. తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలంటే పక్క రాష్ట్రం సహకారం అవసరమన్నారు. కార్యక్రమంలో స్పీకర్ ప్రసాద్‌కుమార్, మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ అనిల్ కుమార్, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ప్రకాశ్ గౌడ్, మల్ రెడ్డి రంగారెడ్డి, కాలె యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 1న కేంద్రపద్దుకు సిద్ధం

## తొలిరోజు రాష్ట్రపతి ప్రసంగం
## 29న ఆర్థిక సర్వే ప్రవేశ పెట్టనున్న కేంద్రం
## యధావిధిగా ఫిబ్రవరి 1నే బడ్జెట్ ప్రసంగం

**ప్రజా దీవెన, న్యూఢిల్లీ :** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తేదీలు ఖరారయ్యాయి. జనవరి 28 నుంచి ఏప్రిల్ 2 వరకు బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. తొలి దశ సమావేశాలు జనవరి 28 నుంచి ఫిబ్రవరి 13 వరకు నిర్వహించనున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. మార్చి 9 నుంచి ఏప్రిల్ 2 వరకు రెండోదశ సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్లమెంట్ ఉభయ సభలు సమావేశం అయ్యేందుకు ప్రభుత్వం ప్రతిపాదించిన తేదీలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారని కిరణ్ రిజిజు ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. తొలి రోజైన జనవరి 28న రాష్ట్రపతి ప్రసంగం ఉంటుంది. 29న ఆర్థిక సర్వే ప్రవేశపెట్టనున్నారు. ఏటా మాదిరిగానే ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బ్జడెట్‌ను సమర్పించనున్నారు. ఆ రోజు ఆదివారం కావడంతో సమావేశ తేదీలపై గత కొన్ని రోజులుగా సందిగ్ధత నెలకొంది. ప్రభుత్వ తాజా ప్రకటనతో ఆ చిక్కుముడి వీడింది. దీంతో ఆదివారమైఅ బడ్జెట్ యధాతథంగా ప్రవేశ పెడతారు.



# రాజ్యసభలో జూన్‌లో ఐదు ఖాళీలు

## తెలంగాణలో ఇద్దరు, ఏపిలో ముగ్గరు రిటైర్

**ప్రజా దీవెన, న్యూఢిల్లీ :** ఈ ఏడాది రిరైట్ అవుతున్న రాజ్యసభ సభ్యుల జాబితాను శుక్రవారం రాజ్యసభ సచివాలయం విడుదల చేసింది. తెలంగాణలో భారాస సభ్యుడు కేఆర్ సురేష్ రెడ్డి, కాంగ్రెస్ సభ్యుడు అభిషేక్‌మను సింఘ్వీ ఏప్రిల్ 9న రిటైర్ కానున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వైకాపా ఎంపీలు అయోధ్యరామిరెడ్డి, పరిమళ్ నత్వానీ, పిల్లి సుభాష్ చంద్రబోస్, తెదేపా సభ్యుడు సానా సతీష్‌ల పదవీకాలం ఈ ఏడాది జూన్‌తో ముగుస్తుందని రాజ్యసభ సచివాలయం తెలిపింది. ఈమేరకు అన్ని రాష్ట్రాల సభ్యుల పదవీకాలం వివరాలను వెల్లడించింది.

# గుజరాత్‌లో భూకంపం

## 12 మార్లు కంపించిన భూమి
## పరుగులు తీసిన జనాలు



**ప్రజా దీవెన, గాంధీనగర్ :** గుజరాత్‌లో ఏకంగా 12 మార్లు భూమి కంపించడం కలకలానికి దారి తీసింది. గంటల వ్యవధిలోనే పలుమార్లు భూమి కంపించడంతో ఏం జరుగుతోందో అర్థంకాక జనాలు ఇళ్లల్లోంచి బయటకు పరుగులు చేశారు. రాజ్‌కోట్ జిల్లాలో గురువారం రాత్రి నుంచి శుక్రవారం మధ్యాహ్నం వరకూ పలుమార్లు భూమి కంపించింది. వీటి తీవ్రత రిక్టర్ స్కేలుపై 2.6-3.8 మధ్య నమోదైంది. ఉప్లేటా, ధొరాజీ, జెత్‌పూర్ తాలూకాల్లో ఈ ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. గురువారం రాత్రి 8.42 గంటల ప్రాంతంలో తొలిసారి భూమి కంపించిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. భూకంప కేంద్రం ఉప్లేటా టౌన్‌లో ఉన్నట్టు పేర్కొన్నారు. దీంతో, పరిసరాల్లోని మూడు తాలూకాల్లో ప్రజలు భయకంపితులు అయ్యారు. ఏం జరుగుతోందో అర్థంకాక ఇళ్లల్లోంచి పరుగులు తీశారు. భారీ కట్టడాలు ఏవీ లేని మైదాన ప్రాంతాలకు పరుగు తీశారు. అయితే, ఈ ప్రకంపనల వల్ల ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు. పాత భవనాల్లో నిర్వహిస్తున్న స్కూళ్లు, కాలేజీలకు జిల్లా యంత్రాంగం ముందుజాగ్రత్త చర్యగా సెలవు ప్రకటించింది. ఇలా వం-ˇసస పెట్టి స్వల్పస్థాయి భూప్రకంపనలు సంభవించడాన్ని స్వార్మ్ టైప్ భూకంపంగా పిలుస్తారని అధికారులు చెబుతున్నారు. భూమి పొరల్లో అప్పటికే ఉన్న చీలికల మధ్యకు నీరు చేరి ఒత్తిడి తీవ్రమైనప్పుడు ఇలా భూమి పలుమార్లు కంపిస్తుందని వివరించారు. స్వార్మ్ టైప్ భూకంపాలు సంభవించినప్పుడు ఎలాంటి ప్రమాదం ఉండదని కూడా తెలిపారు.

# ఉర్దూ వర్సిటీ జోలికొస్తే ఊరుకునేది లేదు



● ప్రభుత్వానికి కేటీఆర్ హెచ్చరిక

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ భూములపై రేవంత్ సర్కార్ కుట్రల నేపథ్యంలో కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. దేశంలో మైనార్టీల సంరక్షకుడినని చెప్పుకునే రాహుల్ గాంధీ.. ఉర్దూ యూనివర్సిటీ భూములను అన్యాక్రాంతం చేయడమే కాపాడటమా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని నందినగర్ నివాసంలో కేటీఆర్‌తో మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ విద్యార్థులు సమావేశమయ్యారు. యూనివర్సిటీకి చెందిన 50 ఎకరాల భూమిపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలపై చర్చించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి వచ్చి చదువుకుంటున్న మైనార్టీ విద్యార్థుల యూనివర్సిటీని నిర్వీర్యం చేయడమే మీ సంరక్షణనా అని ప్రశ్నించారు. దీనిపై సమాధానం చెప్పాలని రాహుల్ గాంధీని డిమాండ్ చేశారు. మీరు చెబుతున్న మొహబ్బత్ కి దుకాణం ఇదేనా అని ప్రశ్నించారు. విద్యార్థులను వారి భూములను తీసుకొని రోడ్డుమీద వేయడమేనా? అని నిలదీశారు. సెంట్రల్ యూనివర్సిటీలో ఉన్న సమస్యలపై రాహుల్ గాంధీ మాట్లాడాలి కానీ వారి భూములు గుంజుకుంటున్న తమ ప్రభుత్వంపై స్పందించకపోవడం దారుణమని కేటీఆర్ విమర్శించారు. యూనివర్సిటీలో ఉన్న భూములు ఖాళీగా ఉన్నవి కావు భవిష్యత్తు విస్తరణ కోసం ఇప్పటికే ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. సెంట్రల్ యూనివర్సిటీ ప్రతిష్టను తగ్గించేలా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని మండిపడ్డారు. గతంలో ఇదే యూనివర్సిటీ ప్రజా అవసరాల కోసం హైదరాబాద్ నగరం కోసం 32 ఎకరాలు ఔటర్ రింగ్ రోడ్డు కోసం ఇచ్చారని, ఖాజాగూడ నుంచి నానక్ రామ్ గూడ కు లింక్ రోడ్డు కోసం ఏడెకరాల స్థలాన్ని యునివర్సిటీ భూమి ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఏనాడు కూడా హైదరాబాద్ నగర ప్రయోజనాల కోసం ప్రజాప్రయోజనాల కోసం అవసరమైనప్పుడు భూసేకరణను ఏనాడు వ్యతిరేకించలేదని చెప్పారు. గతంలో తెలంగాణలో జరిగిన ఉద్యమం వల్లనే హైదరాబాద్‌లో సెంట్రల్ యూనివర్సిటీ, ఉర్దూ యూనివర్సిటీ ఏర్పడిందని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ ఉద్యమాలు త్యాగాల ఆధారంగా ఏర్పడిన యూనివర్సిటీని రియల్ ఎస్టేట్ కోసం వాడటం దారుణమని మండిపడ్డారు. గతంలో మేము నిజాం కాలేజీలో హాస్టల్ లేదు అంటే ప్రభుత్వ నిధులతో హాస్టల్ కట్టించామని గుర్తుచేశారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యూనివర్సిటీకి అండగా ఉంటామని స్పష్టం చేశారు. కావలసిన విస్తరణ సౌకర్యాలకు నిధులు కూడా కేటాయించి అండగా నిలబడతామని భరోసానిచ్చారు.

# సీనియర్ జర్నలిస్టు ఫజల్ మృతి



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** సీనియర్ జర్నలిస్టు ఫజల్ రహ్మాన్ మొహమ్మద్(65) శుక్రవారం తుదిశ్వాస విడిచారు. ఆయన మృతితో కుటుంబసభ్యులు, సన్నిహితులు, సహచరులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి, సాక్షి, దిశ తదితర పత్రికల్లో వివిధ హోదాల్లో దాదాపు 38 సంవత్సరాలకు పైగా పని చేసిన ఆయన, ప్రస్తుతం హైదరాబాద్ కేంద్రంగా 'ప్రతిపక్షం' దినపత్రికను నిర్వహిస్తున్నారు. ఫజల్ హఠాత్తుగా క్యాన్సర్ కాటుకు గురై ప్రాణాలు కోల్పోవడం అంత్యంత బాధాకరం అని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. దాదాపు మూడున్నర దశాబ్దాలుగా ఉమ్మడి రాష్ట్రంలో ఏపీయుడబ్ల్యూజేకి, ప్రత్యేక రాష్ట్రంలో టీయూడబ్ల్యూజే సంఘాలకు ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం అని తెలిపింది. వారం రోజుల క్రితం నిమ్స్ ఆసుపత్రిలో చేరిన ఫజల్ కు మెరుగైన చికిత్స అందేలా ఎంతో కృషి చేసినప్పటికీ ఫలితం దక్కలేదని టీయూడబ్ల్యూజే పేర్కొంది. గత కొంతకాలంగా ఆర్థిక కష్టాలను అనుభవిస్తున్న ఫజల్ రహ్మాన్ కుటుంబానికి టీయూడబ్ల్యూజే అండగా నిలిచి, ప్రభుత్వ పరంగా సహాయం అందేలా కృషి చేస్తుందని తెలిపింది. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి బొడిగె బసవపున్నయ్య సైతం ఫజుల్ రహ్మాన్ మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృతికి టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు కె విరాహత్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ, టీయూడబ్ల్యూజే(ఐజేయూ) కరీంనగర్అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కె చంద్రశేఖర్‌తో పాటు వివిధ పత్రికల ఎడిటర్లు, సీనియర్‌రిపోర్టర్లు ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కాగా, ఫజల్ రెహ్మాన్ స్వస్థలం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్. వృత్తి రీత్యా ఆయన హైదరాబాద్ లో నివసిస్తున్నారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

# అదేపనిగా నెహ్రూపై విమర్శలు తగవు

**భారత ప్రజాస్వామ్య వ్యవస్థాపకుడు పండిట్**

**నెహ్రూపై శశిథరూర్ ఆసక్తికర వ్యాఖ్యలు**



**ప్రజా దీవెన, తిరువనంతపురం :** కాంగ్రెస్ విధానాలను విమర్శిస్తూ బీజేపీకి దగ్గరవుతున్నారంటూ కొంతకాలంగా విమర్శలను ఎదుర్కొంటున్న కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ తాజాగా భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నెహ్రూ భారత ప్రజాస్వామ్య వ్యవస్థాపకుడని కొనియాడారు. అయితే నెహ్రూపై తన అభిమానం గుడ్డిది కాదని అన్నారు. నెహ్రూ పొరపాట్లు చేసి ఉండొచ్చని, అయితే దేశంలోని అన్ని సమస్యలకూ ఆయనే కారణమంటూ నిందించడం ఆమోదయోగ్యం కాదని అన్నారు. నెహ్రూ వారసత్వంపై బీజేపీ వ్యవహరిస్తున్న తీరుపై కేరళ లెజిస్లేటివ్ అసెంబ్లీ ఇంటర్నేషన్ బుక్ ఫెస్టివల్‌లో లో శశిథరూర్ మాట్లాడారు. 'నేను నెహ్రూ అభిమానిని. అయితే ఆయన నమ్మకాలు, విధానాలన్నింటికీ గుడ్డిగా తలాడించను. ఆయన ఆలోచనా దృక్పథం ప్రశంసనీయమైంది. ఆయన తీసుకున్న అనేక చర్యలు ప్రశంసలకు అర్హమైనవి. ముఖ్యంగా దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఆయన దృఢంగా నెలకొల్పారు. అలా అని వారు (మోదీ ప్రభుత్వం) ప్రజాస్వామి వ్యతిరేకులని కాదు. అయితే నిశ్చయంగా వారు నెహ్రూ వ్యతిరేకులు. సమస్య ఏదైనా నెహ్రూను వారు విమర్శలు చేస్తూనే ఉన్నారు' అని శశిథరూర్ వ్యాఖ్యానించారు. ఇండియా-చైనా మధ్య 1962లో జరిగిన యుద్ధాన్ని ప్రస్తావిస్తూ, కొన్ని కేసుల్లో మోదీ ప్రభుత్వం విమర్శలకు ఆధారాలుండవచ్చని, ఆ యుద్ధంలో చైనాపై ఓటమికి నెహ్రూ తీసుకున్న నిర్ణయాలు కారణం కావచ్చని అన్నారు. అయితే సమస్య ఏదైనా ప్రతిదానికి వాళ్లు నెహ్రూను నిందించడం మాత్రం సరికాదని అన్నారు. చయితగా తన జర్నీని ప్రస్తావిస్తూ, చిన్నప్పుడు ఆస్తమా కారణంగా తాను పుస్తకాలు చదవడాన్ని ఎక్కువగా ఇష్టపడేవాడినని, అప్పుడు టెలివిజన్ కానీ, మొబైల్ ఫోన్లు కానీ లేవని, పుస్తకాలే తన సహచరులని థరూర్ చెప్పారు. చాలా చిన్నప్పుడే తాను తొలి నవల రాశానని, అయితే సిరా ఒలికిపోవడంతో ఆ పుస్తకాన్ని కోల్పోయానని తెలిపారు. శ్రీ నారాయణ్ గురు బయోగ్రఫీ తన 28వ పుస్తకమని చెప్పారు. దేశంలోని అనేక ప్రాంతాల్లో పుస్తక పఠనం తగ్గిపోయిందని, కానీ కేరళలో మాత్రం రీడింగ్ కల్చర్ కొనసాగుతోందన్నారు.

# గతేడాది మోడీ, ట్రంప్ మధ్య 8సార్లు ఫోన్ కాల్స్

**వాణిజ్య మంత్రి హాళవార్డ్ లుట్నిక్ కామెంట్‌పై రణ్‌దీప్ జైస్వాల్**



**ప్రజా దీవెన, న్యూఢిల్లీ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు భారత ప్రధాని మోదీ ఫోన్ చేయకపోవడంతో వాణిజ్య ఒప్పందం కుదరలేదంటూ అమెరికా వాణిజ్య మంత్రి హాళవార్డ్ లుట్నిక్ తాజాగా చేసిన కామెంట్స్ ప్రస్తుతం కలకలం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత విదేశాంగ శాఖ కీలక ప్రకటన చేసింది. గతేడాది మోదీ, ట్రంప్ 8 సార్లు మాట్లాడుకున్నారని విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ శుక్రవారం తెలిపారు. ఆ కామెంట్స్ మా దృష్టికి వచ్చాయి. గతేడాది ఫిబ్రవరి 13 నుంచి భారత్, అమెరికా దేశాలు వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునేందుకు కృషి చేస్తున్నాయి. నాటి నుంచీ ఇరు దేశాల బృందాలు పలుమార్లు చర్చలు జరిపాయి. పరస్పర ఆమోదయోగ్యమైన ఒప్పందం కోసం ప్రయత్నిస్తు న్నాయి. చాలా సందర్భాల్లో ఒప్పందంపై చర్చలు తుది వరకూ వెళ్లాయి. అయితే, ఈ చర్చలపై వస్తున్న వార్తలు పూర్తిగా వాస్తవం కాదు' అని రణ్‌ధీర్ జైస్వాల్ మీడియా సమావేశంలో అన్నారు. గతేడాది ప్రధాని మోదీ, అధ్యక్షుడు ట్రంప్ ఏకంగా 8 సార్లు మాట్లాడుకున్నారని చెప్పారు. ఇరు దేశాల భాగస్వామ్యానికి సంబంధించి వివిధ అంశాలు వారి మధ్య చర్చకు వచ్చాయని తెలిపారు. భారత్, అమెరికా దేశాలకు ఆమోదయోగ్యమైన వాణిజ్య ఒప్పందం కోసం తాము కట్టుబడి ఉన్నామని విదేశాంగ శాఖ ప్రతినిధి తెలిపారు. ఇరు దేశాధినేతల మధ్య పరస్పర గౌరవంతో కూడిన స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని కూడా చెప్పారు. ప్రధాని మోదీ, అధ్యక్షుడు ట్రంప్‌నకు కాల్ చేయకపోవడంతో భారత్, అమెరికాల మధ్య వాణిజ్య ఒప్పందం కుదరలేదని అమెరికా వాణిజ్య మంత్రి హాళవార్డ్ లుట్నిక్ పేర్కొన్న విషయం తెలిసిందే. ఓ పాడ్ కాస్ట్‌లో గురువారం ఆయన ఈ కామెంట్స్ చేశారు. 'ఒప్పందం దాదాపుగా ఓ కొలిక్కి వచ్చింది. చివర్లో ప్రధాని మోదీ, ట్రంప్‌నకు కాల్ చేయాల్సి ఉంది. ఇది భారత ప్రభుత్వానికి రుచించలేదు. చివరకు ప్రధాని మోదీ కాల్ చేయలేదు' అని లుట్నిక్ కామెంట్ చేశారు.



# మిర్యాలగూడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**డీసీఎం, సిమెంట్ ట్యాంకర్ ఢీకొనడంతో ముగ్గురు మృతి**

**ప్రజా దీవెన, నల్లగొండ :** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం ఈదులగూడ చౌరస్తా వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి గుంటూరుకు టైల్స్ తరలిస్తున్న డీసీఎం, సిమెంట్ ట్యాంకర్ ఢీకొన్నాయి. ఈ ఘటనలో ముగ్గురు మృతిచెందగా.. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ఘటనలోని మృతులంతా బీహార్ వాసులుగా గుర్తించారు. వీరిలో బీరు బాయ్ (30), సంతోష్ (30), సూరజ్ (18) ఉన్నారు. డీసీఎంలో ఉన్న టైల్స్ కూలీల మీద పడటంతో ముగ్గురు మృతిచెందారు. మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. వారిని చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.టైల్స్‌ను హైదరాబాద్ నుంచి గుంటూరుకు తరలిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. క్రేన్ సహాయంతో రహదారిపై నుంచి లారీని, డీసీఎంను తొలగించారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో ట్రాఫిక్ స్థంభించిపోయింది. ట్రాఫిక్‌ను పోలీసులు క్లియర్ చేస్తున్నారు. ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మిర్యాలగూడలోని ఈ రహదారిపై ప్రయాణించే సమయంలో అత్యంత జాగ్రత్తగా వెళ్లాలని పోలీసులు సూచించారు. పరిమితికి మించి లోడ్‌తో వెళ్లే వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# హిమాచల్‌లో ఘోర ప్రమాదం

**లోయలో పడ్డ ప్రైవేట్ బస్సు..8మంది దుర్మరణం**



**ప్రజా దీవెన, సిమ్లా :** హిమాచల్‌ప్రదేశ్‌లోని సిర్మౌర్ జిల్లాలో భారీ రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రైవేటు బస్సు లోయలో పడి 8 మంది ప్రయాణికులు మృతిచెందారు. పలువురు తీవ్రంగా గాయపడటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. కుప్వి నుంచి సిమ్లాకు బస్సు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగినప్పుడు బస్సులో 30 నుంచి 35 మంది ప్రయాణిస్తున్నట్టు తెలుస్తోంది. పోలీసు వర్గాల సమాచారం ప్రకారం హరిపుర్ధార్ ఏరియాలోని ఇరుకైన రహదారిపై వెళ్తుండగా బస్సు అదుపుతప్పి లోయలో పడింది. సహాయక కార్యక్రమాలు చేపట్టినట్టు సిర్మౌర్ ఎస్పీ నిశ్చింత్ సింగ్ నెగి తెలిపారు. తొలుత ప్రమాద స్థలికి చేరుకున్న స్థానికులు అత్యవసర సహాయక బృందాలు అక్కడికి చేరుకోకముందే సహాయక చర్యలు చేపట్టారు. పలువురు క్షతగాత్రులను సమీప ఆసుపత్రులకు తరలించారు. మరికొందరికి సీరియస్‌గా ఉండటంతో హెయర్ మెడికల్ సెంటర్లకు తరలిస్తున్నట్టు నిశ్చింత్ సింగ్ చెప్పారు. కాగా, ఈ ఘటనపై ముఖ్యమంత్రి సుఖేందర్ సింగ్ సుఖు విచారం వ్యక్తం చేశారు. బాధితులకు అన్ని రకాలుగా సహాయం అందించాలని జిల్లా యంత్రాంగానికి ఆదేశాలిచ్చినట్టు చెప్పారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నట్టు చెప్పారు.

# మహిళలు, చిన్నారుల భద్రతకు చర్యలు

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** మహిళలు, చిన్నారుల భద్రత కోసం సైబరాబాద్ విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో ఈ వారం పలు విస్తృత చర్యలు చేపట్టామని డీసీపీ సృజన కరణం తెలిపారు. ఆపరేషన్ స్మైల్‌లో భాగంగా సైబరాబాద్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో కేసులు నమోదు చేసి 215 మంది పిల్లలను, అంటే 200 మంది బాలురను మరియు 15 మంది బాలికలను విజయవంతంగా రక్షించగలిగారు . సైబరాబాద్ షీ టీం బృందాలు ఈ వారంలో మొత్తం 127 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించగా, బహిరంగ ప్రదేశాల్లో అసభ్యకర ప్రవర్తనకు పాల్పడిన 59 మందిని రెడ్ హ్యాండెడ్‌గా అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరిలో 63 ఖ॥బిబా కేసులు నమోదు కాగా, మిగిలిన వారికి కౌన్సెలింగ్ చేశారు. అదేవిధంగా, మహిళల నుండి అందిన 17 ఫిర్యాదులను షీ టీం బృందాలు స్వీకరించాయన్నారు. భార్యాభర్తల మధ్య తలెత్తిన కుటుంబ సమస్యలును పరిష్కరించే దిశగా ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లు కేంద్రాలు కీలక పాత్ర పోషించాయన్నారు. ఈ కేంద్రాల ద్వారా 31 కుటుంబాలను తిరిగి కలిపి, వారి కుటుంబాల్లో వెలుగులను నింపారు. సైబరాబాద్ పరిధిలో వివిధ ప్రాంతాలలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, షీ టీం బృందాలు మానవ అక్రమ రవాణా, బాలల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, మహిళలను వేధించడం, సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులు, మహిళలను నిరంతరం వెంబడించడం, భిక్షాటన, సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులు, సైబర్ మోసాలు వంటి అంశాలపై అవగాహన కల్పించామన్నారు. మొత్తం 6,615 మందికి అవగాహన కల్పించామన్నారు. అలాగే మహిళల హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, డయల్ 100, నేరాల నివారణ కోసం 1930 వంటి సేవల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించామన్నారు.



# ప్రాజెక్టుల్లో మునిగిపోతున్న నిర్వాసిత జీవితాలు

పోలవరం కావచ్చు...మల్లన్న సాగర్ కావచ్చు లేదా కొండపోచమ్మ సాగర్ కావచ్చు లేదా..గతంలో గంగవరం పోర్టు కావచ్చు..ప్రాజెక్టులు ఏవైనా త్యాగం ప్రజలది, భోగం కార్పోరేట్లది అవుతోంది. వేలకోట్లు పెట్టి ప్రభుత్వాలు కట్టించే ప్రాజెక్టులు సైతం కార్పోరేట్లకు ధారదత్తం చేస్తున్నారు. భూముల సేరణ, ఇళ్లను సేకరించడం తరవాత వారికి కబుర్లు చెప్పడం ఆ తరవాత వారి త్యాగాలను మరచిపోతున్నారు. గంగవరం పోర్టు కోసం త్యాగం చేసిన మత్స్యకారులు రోడ్డున పడ్డారు. పోర్టును పొందిన ఆదానీ ఒడ్డున పడ్డారు. ఇలా ఏ ప్రాజెక్టు తీసుకున్నా ఇదే చరిత్ర కనిపిస్తుంది. ఘనత వహించిన తెలంగాణ వల్లభుడు కెసిఆర్ హయాంలో మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌లకు భూములు ఇచ్చి, ఊర్లను త్యాగం చేసిన వారు ఆగమయ్యారు. కెసిఆర్, ఆయన అనుయాయులు పొలాలు మాత్రం పచ్చగా తడుస్తున్నాయి. తాజాగా అమరావతి రాజధాని కోసం లక్ష ఎకరాలు సేకరిస్తున్నారు. అయినా పాలకలు భూదాహం తీరడం లేదు. అమరావతిలో భూమి తీసుకున్న రైతులకు అరకొరగానే పరిహారం అందించారు. ప్లాట్లను సక్రమంగా అందించలేదు. బహిరంగంగా వారిపై ప్రశంసలు కురిపించడం తప్పవారికి లబ్ది చేకూర్చుడం లేదు. ఇంకా ప్లాట్ల కోసం అక్కడి రైతులు పాట్లు పడుతూనే ఉన్నారు. తాజాగా రెండోదఫా భూసేకరణ మొదలయ్యింది. ఈ అభివృద్ధి ఏ ప్రజల కోసమన్నది పాలకులు ఆలోచన చేయాలి. ప్రజలను ముంచి చేసే పనులు మంచి ఎలా అవుతాయి. పోలవరం సంగతి చూస్తే అక్కడి నిర్వాసితులు దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారిని పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ఇలా దేశవ్యాప్తంగానే కాదు... తెలుగు రాష్ట్రాల్లో ఘనత వహించిన పాలకులు రైతులను నట్టేట ముంచుతున్నారు. పోలవరంలో సర్వస్వం కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయమైన పరిహారం, పునరావాసం లభించని దుస్థితి ఇప్పటికీ కొనసాగడం అత్యంత విచారకరం.ప్రాజెక్టు పూర్తయి అన్ని ప్రాంతాలకు నీరు అందించడం మునక ప్రాంతంలో 1.20 లక్షల కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారమైతేనే సాధ్యమవుతుంది. నిర్వాసితులకు భూమికి భూమిగానీ, ఇల్లు కట్టించడంగానీ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలుగానీ జరగలేదు. కట్టించిన కాలనీల్లో వర్షం వస్తే ఇళ్లు కారుతున్నాయి. శ్మశానాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రార్ధనా స్థలాల వంటివేవీ లేవు. 1986లో ఒకసారి, 2022లో మరోసారి వచ్చిన వరద ప్రభావ ప్రాంతాలను పరిశీలిస్తే మునక ప్రాంతంలో జరిగిన కాంటూరు సర్వే, తరువాత చేపట్టిన లైడార్ సర్వే ఏదీ వాస్తవాలను వెల్లడించడం లేదని రుజువైంది. తాజాగా నిర్వాసితుల బ్యాంకు ఎకౌంట్లలో జమచేస్తున్న పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ 2017కు ముందు అంచనాల ప్రకారం నిర్ణయించినవి కావడం గమనార్హం. 2017 తర్వాత డ్యామ్ అంచనాలు రెండుసార్లు సవరించారు కానీ నిర్వాసితులకు మాత్రం పాత ప్యాకేజిలే! పెళ్లయిన యువతులకు పునరావాస ప్యాకేజీ ఇవ్వడం లేదు. పురుషులతో సమానంగా స్త్రీలకు కూడా ప్యాకేజీ అమలు చేయాలి కదా! నాటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించినా అది అమలుకు నోచుకోలేదు. ఈ ప్రభుత్వం అయినా ప్యాకేజీ తాజా ధరలకు అనుగుణంగా సవరించి పెంచి ఇస్తుందేమోనని నిర్వాసితులు ఆశిస్తున్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు వాటి ఊసే ఎత్తుకోలేదు. పర్యటనలో డ్యామ్ నిర్మాణ పనులను ఆమూలాగ్రం పరిశీలించిన ఆయన ముంపు ప్రాంతాలను, పునరావాస కాలనీలను కూడా సందర్శిస్తే బాగుండేది. అక్కడి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటే వాటిని సత్వరం పరిష్కరించడానికి, అనేక అవకతవకలను, సర్వేలో జరిగిన పొరపాట్లను సరిదిద్దడానికి అవకాశం వుండేదని ప్రాజెక్టు బాధితుల భావన. వచ్చే సంవత్సరం జరిగే గోదావరి పుష్కరాల్లోగా అంటే మార్చి నెలకల్లా పోలవరం ప్రాజెక్టు జాతికి అంకితం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వాసితులకు న్యాయం చేయడానికి కృషి చేయడం లేదు. తీయని మాటలు తప్ప చిత్తశుద్ద ఇకానరావడం లేదు. జలయజ్ఞంలో పోలవరం ప్రాజెక్టు ప్రతిపాదించినపుడు ఒకటే దశ. కానీ రాష్ట్ర విభజన చట్టం దాన్ని జాతీయ ప్రాజెక్టుగా పేర్కొనడంతో నిర్మాణ బాధ్యత కేంద్రానిదయ్యింది. నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మొదటంతా కేవలం ఇరిగేషన్ కాంపొనెంట్ మాత్రమే బాధ్యతని, అంటే డ్యాం, ప్రధాన కాలువల నిర్మాణమేనని బుకాయించి, పునరావాస పునర్నిర్మాణ విషయాన్ని దాటవేస్తూ వచ్చింది. ఆ తరువాత ప్రాజెక్టును రెండు దశలుగా మార్పించింది. డ్యాం 41.15 మీటర్ల ఎత్తు వరకు మొదటి దశగానూ, పూర్తి రిజర్వాయర్ మట్టం 45.72 మీటర్లు రెండోదశ అన్నారు. రాష్ట్రంలో అధికార పార్టీలు మారినా అప్పుడు, ఇప్పుడూ కేంద్రం కనుసన్నల్లో నడుచుకుంటున్నవే కనుక తలాడించాయి. అయితే, డ్యాం నిర్మాణం విషయంలో మాత్రం ఇది వర్తించదనీ, నిర్మాణం మొత్తం ఒకటిగానే పూర్తవుతుందని అప్పటి, ఇప్పటి ముఖ్యమంత్రులు చెబుతున్నారు. కాబట్టి నిర్వాసితులను పొమ్మనకుండా పొగబెట్టిన చందంగా రిజర్వాయర్‌లో నీరు నింపి వెళ్లగొట్టడానికే ఈ కుట్ర. అందుకనే దశలవారీ కాకుండా పూర్తి ఎత్తు వరకూ ఆర్ ఆండ్ ఆర్ మొదట పూర్తి చేశాకనే ప్రాజెక్టు నిర్మాణం అని నిర్వాసితులు ఘోష పెడుతున్నారు. మొదటి దశకు సంబంధించిన 41.15 మీటర్ల పరిధిలోని నిర్వాసితులకు 2027 జనవరికల్లా పునరావాసం పూర్తి చేయనున్నట్లు బుధవారంనాడు ముఖ్యమంత్రి చెప్పారు. ఆ లెక్కలు చూసినా మొదటి దశకు సంబంధించిన ఆర్‌అండ్‌ఆర్ అమలు సైతం ఇంకా ఆమడదూరంలో వుందని తేటతెల్లమవుతోంది.డయాఫ్రం వాల్‌ను నాణ్యంగా నిర్మించనందున వరదలకు దెబ్బతిన్నది. విదేశీ నిపుణులు సైతం దీన్ని నిర్ధారించారు కానీ వారిచ్చిన నివేదికను బహిరంగపర్చలేదు. మరమ్మతులకు అదనంగా రూ.900 కోట్లు ఇచ్చారేతప్ప డయాఫ్రం వాల్ దెబ్బతినడానికి కారణమైన కాంట్రాక్టర్లపై ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. నిర్మాణంలో అవకతవకలను సరిచేయడానికి భవిష్యత్‌లో డ్యాం భద్రతకు అవసరమైన చర్యలను పారదర్శకంగా తీసుకోవాలి. కానీ డయాఫ్రం వాల్ దెబ్బతిన్నా కనిపెట్టలేక పోయారని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఆరేడు సంవత్సరాలు ఆలస్యం అవుతోందని సిఎం చంద్రబాబు చెప్పారే తప్ప అందుకు కారణమైన కాంట్రాక్టర్, ఆనాటి పనులు సర్టిఫైచేసిన ఉన్నతాధి కారులు, గత ప్రభుత్వంలో ఈ అంశాల్లో నిర్ణయాలు చేసినవారిపై ఎలాంటి చర్యలనూ వెల్లడించలేదు. ఇప్పటికైనా ముందు నిర్వాసితులను ఆదుకోవాలి. దుబారా హెలికప్టర్ ఖర్చులు తగ్గించుకుని వారికి న్యాయం చేయాలి.

# నష్ట నివారణ చర్యలకు నిర్ణయం

- గుర్తింపు పొందిన సంస్థలకే తయారీ పనులు
- ప్రమాదాలతో కేంద్రం నిర్ణయం
- బిల్లును సిద్ధం చేసిన అమెరికా





**ప్రజా దీవెన,న్యూఢిల్లీ :** స్లీపర్ బస్సు ప్రమాదాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై స్థానికంగా పనిచేసే మాన్యువల్ స్లీపర్ బస్సు బాడీ బిల్డర్లకు కాకుండా.. కేంద్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆటోమొబైల్ కంపెనీలు, తయారీ సంస్థలకే బస్సుల తయారీకి అనుమతి ఉంటుందని కేంద్ర రోడ్డు రవాణా శాఖ ప్రకటన జారీ చేసింది. గత ఏడాది దేశంలోని పలు రాష్ట్రాల్లో ఘోర బస్సు ప్రమాదాలు జరిగిన విషయం తెలిసిందే. ప్రైవేటు స్లీపర్ బస్సులు ప్రమాదానికి గురవడంతో పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ చర్యలకు ఉపక్రమించారు. ఏపీ, రాజస్థాన్ సహా పలు రాష్ట్రాల్లో జరిగిన బస్సు ప్రమాదాల్లో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఈ బస్సు ప్రమాదాలకు అనేక కారణాలు ఉన్నాయని నివేదికల్లో తేలిందన్నారు. భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ప్రమాదాలు జరిగినట్లు బయటపడిందన్నారు. అంతే కాకుండా అగ్నిప్రమాదం జరిగిన సమయాల్లో మంటలను నియంత్రించేందుకు అవసరమైన పరికరాలు బస్సుల్లో లేకపోవడం కూడా ప్రమాదానికి కారణమైందని చెప్పారు. అలాగే బస్సుల్లో తరచూ తనిఖీలు చేపట్టకపోవడం కూడా మరో కారణమని నివేదికల్లో తేలిందని చెప్పారు. మరోసారి ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు. బస్సు ప్రమాదాల నివారణకు కేంద్ర ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందిన సంస్థలు మాత్రమే బస్సులను తయారు చేయాలనే నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఇప్పుడు ఉన్న అన్ని స్లీపర్ బస్సుల్లో అగ్నిప్రమాద గుర్తింపు వ్యవస్థ, ప్రతి ఎమ్జ్గ÷న్సీ ఎగ్జిట్ వద్ద సుత్తి, అత్యవసర లైటింగ్ వంటి సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. నిబంధనలను ఉల్లంఘించే బస్సులు, అలాగే ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ చేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆదేశించారు. దేశంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను వినియోగించేందుకు చర్యలు చేపట్టినట్లు కేంద్రమంత్రి తెలిపారు. కార్లలో ఉచిత స్పెక్ట్రమ్‌ను ఉపయోగించి వాహనం నుంచి వాహనానికి కమ్యూనికేషన్ టెక్నాలజీని ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ÷ఎ2÷ఎ టెక్నాలజీ ద్వారా వాహనాలు తమ వేగం, స్థానం, దిశ వంటి కీలక సమాచారాన్ని సమీప వాహనాలతో పంచుకోగలవని ఆయన వివరించారు. టెక్నాలజీ వల్ల అకస్మాత్తుగా బ్రేక్ వేసినా.. రోడ్డుపై వాహనాలు ఆగి ఉన్నా.. మిగతా వాహనాలకు అలర్ట్ వెళ్తుందని కేంద్ర మంత్రి తెలిపారు. తద్వారా ప్రమాదాలను నివారించే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ ఏడాది చివరి నాటికి ఈ వైర్‌లెస్ కమ్యూనికేషన్ వ్యవస్థను అన్ని వాహనాల్లో అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు. ఈ సాంకేతికత రోడ్డు భద్రతను మరింత మెరుగుపరుస్తుందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆశాభావం వ్యక్తం చేశారు.

# బెంగాల్ భగభగ

- ఈడీ చర్యలపై మమతా నిరసన ప్రదర్శన
- మమతా బెనర్జీ తీరుపై మండిపడ్డ బీజేపీ
- విచారణకు అడ్డుపడడంపై సుప్రీంలో ఈడీ పిటిషన్



**ప్రజా దీవెన, కోల్‌కతా :** ఇండియన్ పొలిటికల్ యాక్షన్ కమిటీ, దాని సహ వ్యవస్థాపకుడు ప్రతీక్ జైన్‌పై ఈడీ దాడుల వ్యవహారం రచ్చకెక్కింది. దీనిపై శుక్రవారం నాడు కేంద్రం, పశ్చిమబెంగాల్ ప్రభుత్వం మధ్య ఘర్షణ మరింత తీవ్రమైంది. అవినీతిలో కూరుకుపోయారంటూ తనపై బీజేపీ చేస్తున్న ఆరోపణలు, ఈడీ చర్యలపై ముఖ్యమంత్రి మమతాబెనర్జీ.. కోల్‌కతా రోడ్లపైకి వచ్చి భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. మరోవైపు ఈడీ సైతం కోల్‌కతా హైకోర్టు విచారణపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ప్యాక్‌పై ఈడీ దాడులకు సంబంధించి దాఖలైన పలు పిటిషన్లపై కోల్‌కతా హైకోర్టు జస్టిస్ సువ్ర ఘోష్ విచారణ చేపట్టినప్పటికీ భారీగా జనం హాజరుకావడంతో ఆయన కోర్టు రూమ్‌ను విడిచిపెట్టి వెళ్లిపోయారు. గత వారం రోజులుగా కోర్టుకు సెలవులు ఉండగా.. ఈ అంశంపై వచ్చే బుధవారం తిరిగి విచారణ చేపట్టనున్నారు. కోల్‌కతా హైకోర్టులో కేసు విచారణ వాయిదా పడటంతో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్‌ను ఈడీ శుక్రవారం ఆశ్రయించింది. తక్షణ విచారణ కోసం ధర్మాసనం ఏర్పాటు చేయాలని కోరింది. కాగా, హైకోర్టులో శుక్రవారం విచారణ సందర్భంగా ఈడీ తమ వాదన విని పిస్తూ, ఐప్యాక్ కార్యాలయం, జైన్ నివాసంలో తాము సోదాలు నిర్వహిస్తుండగా అధికారులతో అడ్డగించడం ద్వారా మమతా బెనర్జీ అధికార దుర్వి నియోగానికి పాల్పడ్డారని ఆరోపించింది. దీనిపై జైన్, తృణమూల్ కాంగ్రెస్ కౌంటర్ పిటిషన్ దాఖలు చేసింది. తృణమూల్ కాంగ్రెస్ ఎన్నికల వ్యూహానికి సంబంధించిన డాక్యుమెంట్లను సీజ్ చేయాలని ఈడీ ప్రయత్నించిందని ఆ పిటిషన్‌లో ఆరోపించారు. ఒకవైపు కోర్టు విచారణ జరుగుతుండగా మరోవైపు ఈడీ దాడులకు నిరసనగా ముఖ్యమంత్రి మమతాబెనర్జీ జాదవ్‌పూర్ నుంచి హజ్రా క్రాసింగ్ వరకూ 5 కిలోమీటర్ల మేరకు పాదయాత్ర నిర్వహించారు. పెద్దఎత్తున కార్యకర్తలు, పార్టీ నేతలు ఇందులో పాల్గొన్నారు. ఏం చేసైనా సరే పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో గెలవాలని బీజేపీ ప్రయత్నాలు చేస్తోందని మమతా బెనర్జీ, తృణమూల్ నేతలు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అయితే ఈ ఆరోపణలను బీజేపీ తోసిపుచ్చింది. టీఎంసీ చీఫ్ అవినీతి ఊబిలో కూరుకుపోయారని, ఈడీ అధికారులను బెదిరిస్తున్నారని బీజేపీ సీనియర్ నేత రవిశంకర్ ప్రసాద్ ఆరోపించారు. మమతా చర్యల వెనుక అనేక అనుమానాలు ఉన్నాయని.. తనను, తమ పార్టీని చిక్కుల్లోకి నెట్టే కీలకమైన సమాచారాన్ని తొలగించేందుకు ఆమె ప్రయత్నిస్తున్నారని రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు.

# కోల్‌కతాలో ఈడీ దాడులకు నిరసన

## హోంమంత్రి అమిత్ షా నివాసం ముందు టీఎంసీ ఆందోళన






**ప్రజా దీవెన, న్యూఢిల్లీ :** కోల్‌కతాలో ఈడీ దాడులను ఖండిస్తూ టీఎంసీ ఎంపీలు ఢిల్లీలోని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కార్యాలయం ముందు నిరసనలు చేపట్టారు. శుక్రవారం ఉదయం టీఎంసీ ఎంపీలు డెరెక్ ఓబ్రెయిన్, శతాబ్ది రాయ్, మహువా మొయిత్రా, కీర్తి ఆజాద్‌తో పాటు మరికొంతమంది నిరసనలు చేపట్టారు. అమిత్ షాకు వ్యతిరేకంగా నినాదాలు చేయటం మొదలెట్టారు. పోలీసులు రంగంలోకి దిగి వారిని అక్కడి నుంచి పంపించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పోలీసులు, ఎంపీలకు మధ్య తోపులాట జరిగింది. పోలీసులు అతి కష్టం మీద వారిని అక్కడి నుంచి పార్లమెంట్ స్ట్రీట్ పీఎస్‌కు తరలించారు. రాజకీయ కన్సల్టెన్సీ సంస్థ ఐప్యాక్ చీఫ్ ప్రతీక్ జైన్ నివాసంలో గురువారం ఈడీ సోదాలు నిర్వహించింది. కోల్‌కతాలోని ఆయన నివాసంలో ఈడీ సోదాలు జరుగుతున్న సమయంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అక్కడకు చేరుకున్నారు. ఈడీ తీరును ఆమె తీవ్రంగా తప్పుబట్టారు. ఈ సందర్భంగా మమతా మీడియాతో మాట్లాడుతూ.. 'మా ఐటీ సెల్ చీఫ్ ఇంట్లో సోదాలు నిర్వహించారు. మా పార్టీకి సంబంధించిన దస్త్రాలు, హార్డ్ డిస్క్‌లను స్వాధీనం చేసుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి మా పార్టీ అభ్యర్థుల వివరాలు వాటిలో ఉన్నాయి. వాటిని వెనక్కు తీసుకున్నారని అన్నారు. మా పార్టీకి సంబంధించిన డాక్యుమెంట్లను ఈడీ తీసుకోవచ్చా? నేను ఇలాగే బీజేపీ ఆఫీసుకు వెళితే పరిస్థితి ఏమిటి? ఓటర్ జాబితా సమగ్ర సవరణ పేరిట ఇప్పటికే 5 లక్షల మంది పేర్లను తొలగించారు. కేవలం ఎన్నికలు జరగనున్నాయనే ఇలా చేస్తున్నారు'.. అంటూ మండిపడ్డారు. కాగా, కేంద్రం రాజకీయ లబ్ది కోసం ఈడీని అస్త్రంగా వాడుతోందని టీఎంసీ పార్టీ నేతలు అంటున్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు సైతం పెడుతున్నారు.

# శబరిమల ప్రధాన పూజారి అరెస్టు

## శబరిమల బంగారం తాపడాల కేసులో కీలక పరిణామం



**ప్రజా దీవెన, తిరువనంతపురం :** కేరళలోని శబరిమల ఆలయంలో బంగారం తాపడాల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆలయ ప్రధాన పూజారి కందరారు రాజీవరును సిట్ అధికారులు తాజాగా అరెస్టు చేశారు. పలు నివేదికల ప్రకారం.. బంగారు తాపడాల చోరీ కేసులో ఆయన పాత్ర కూడా ఉన్నట్లు విచారణలో తేలడంతో అరెస్టు చేసినట్లు సమాచారం. ఈ సందర్భంగా పలువురు సిట్ అధికారులు మాట్లాడుతూ.. శుక్రవారం తెల్లవారుజామున 4.30 గంటల సమయంలో సిట్ అధికారుల బృందం ఆయన్ను అదుపులోకి తీసుకుందని వివరించారు. విచారణ అనంతరం శబరిమల ఆలయ ప్రధాన పూజారి కందరారు రాజీవరును అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన ఉన్నికృష్ణన్ పొట్టితో రాజీవరుకు సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు విచారణలో గుర్తించినట్లు అధికారులు తెలిపారు. నిజానికి శబరిమలకు ఉన్ని కృష్ణన్ పొట్టిని తీసుకువచ్చింది కూడా తంత్రి కందరారు రాజీవరేనని ఇతర నిందితులు తమ వాంగ్మూలంలో తెలిపినట్లు అధికారులు పేర్కొన్నారు. బంగారు తాపడాల చోరీ గురించి ఆయనకు ఫస్ట్ నుంచే సమాచారం ఉందని తెలిపారు. ఈ చోరీపై ఈడీ కేసు ÷ల్ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. 2019లో కేరళలోని శబరిమల ఆలయం గర్భగుడి ముందున్న ద్వారపాలక విగ్రహాలపై బంగారు పూత పూసిన రాగి తాపడాలను మరమ్మతుల నిమిత్తం తొలగించారు. ఉన్ని కృష్ణన్ అనే దాత వాటిని సరిచేయించి కొత్త బంగారు పూత తాపడాలను అందిస్తానని తీసుకెళ్లారు. ఆ టైంలో ఈ పనిని పూర్తి చేయడానికి చెన్నైలోని ఓ కంపెనీకి ఇచ్చారు. ఆ రాగ తాపడాలను తొలగించే టైంలో రికార్డుల్లో వాటి బరువును 42.100 కిలోలుగా పేర్కొన్నారు. అయితే ఎలక్ట్రోప్లేటింగ్ పక్రియ పూర్తైన తర్వాత వాటిపై ఉండే బంగారంలో కొంత కనిపించకుండా పోయిందని ఆ కంపెనీ వెల్లడించింది. ఇందులో ఏదో తిరకాసు జరిగినట్లు అధికారులు గుర్తించి, విచారణ చేపట్టారు. ఈ కేసు విచారణలో ఉన్ని కృష్ణన్ సహా పలువురు ప్రధాన అధికారులు నిందితులుగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

# తెలంగాణకు దక్కాల్సిన నీటి వాటాలో రాజీ పడేది లేదు

**కృష్ణ జలాలో 71 % తెలంగాణ కు దక్కేలా పోరాడుతున్నాము.**

**నియోజకవర్గంలో లిఫ్ట్ లు త్వరితగరికిన పూర్తి చేయాలి.**

**మోతే లిఫ్ట్ భూసేకరణ కొరకు రైతులకు న్యాయమైన నష్టపరిహారం అందించాలి'మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**ప్రజా దీవెన, కోదాడ :** తెలంగాణ రాష్ట్రానికి దక్కాల్సిన నీటి వాటాలో రాజీ పడేది లేదని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఇరిగేషన్ అధికారుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కృష్ణ నది నీటి పంపకాల్లో గత ప్రభుత్వం తెలంగాణ కు 34 % (299 టిఎంసిలు ), ఆంధ్రకు 66 % (512 టిఎంసిలు) అంగీకారం చేసుకోవటం వల్ల ఉమ్మడి నల్గొండ, మహబూబ్ నగర్ జిల్లాలు నష్టపోయాయని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుండి కృష్ణ జలాలో 71 % తెలంగాణ కు దక్కేలా పోరాడుతున్నామని, గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో 17 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్లో నీటి పారుదల రంగానికి 1.83 లక్షల కోట్ల కేటాయించినప్పటికి కృష్ణ నది పై తలపెట్టిన పాలమూరు రంగారెడ్డి, కల్వకుర్తి, భీమా, నెట్టెం పాడు,కొడంగల్ నారాయణపేట, డిండి, ఎస్ఎల్బిసి ప్రాజెక్ట్ లు పూర్తి చేయలేదని మేము అధికారం లోకి వచ్చిన తర్వాత అన్ని ప్రాజెక్ట్ లు వేగవంతం గా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని వచ్చే మూడు సంవత్సరాల్లో కృష్ణా నదిపై నిర్మాణం లో ఉన్న అన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం చేసిన నిర్వాహకం వల్ల నష్టపోయిన కృష్ణ, గోదావరి జలాల్లో తెలంగాణ కు దక్కాలసిన వాటా లో ఒక్క నీటి చుక్కను కూడా వదులుకోబోమని వాటా కోసం సుప్రీం కోర్ట్, కేంద్ర ప్రభుత్వం, కేంద్ర జల సంఘం, నది ట్రెబ్యూ నల్స్ ముందు బలమైన వాదనలు వినిపించి సాధిస్తామని తెలిపారు. కోదాడ నియోజకవర్గం లో నిర్మిస్తున్న రెడ్లకుంట లిఫ్ట్ ఇరిగేషన్, శాంతినగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ లు వేగవంతంగా పూర్తి చేయాలని పాలేరు వాగుపై చెక్ డాం, పాలవరం లిఫ్ట్ ఇరిగేషన్ కు, నడిగూడెంలోని చౌదరి చెరువు వద్ద బ్రిడ్జి నిర్మాణం కొరకు ప్రతిపాదనలు పంపాలని, చిలుకూరు వద్ద ముత్యాల బ్రాంచ్ కెనాల్ పై డబుల్ బ్రిడ్జ్, పాలే అన్నారంలో బ్రిడ్జ్ పనులు త్వరగా ప్రారంభించి ఎండాకాలం చివరి నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. మోతే లిఫ్ట్ ఇరిగేషన్ భూసేకరణ కొరకు రైతులకు న్యాయమైన నష్టపరిహారం అందించాలని ఆర్డిఓను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, స్థానిక శాసన సభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి ,ఇరిగేషన్ సిఈ రమేష్ బాబు, ఎస్ఈ లు నాగభూషణం, శివతేజ, ఆర్ అండ్ బి ఈఈ సీతారామయ్య, ఆర్డీవోలు సూర్యనారాయణ, వేణుమాధవ్, తహసిల్దార్ వాజిద్ అలీ అధికారులు పాల్గొన్నారు.

## కోదాడ పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి: మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

కోదాడ పట్టణంలో సుమారు 38. 10 కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులను గుత్తేదారులు సకాలంలో పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర నేటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తంకుమార్ రెడ్డి స్థానిక శాసన సభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి అన్నారు శుక్రవారం పలు అభివృద్ధి పనులను పరిశీలించేందుకు హైదరాబాదు నుండి అబశ్రీశ్రీవచ్చిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లకు ఎలిఫయిడ్ వద్ద కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికారు అనంతరం పట్టణంలోని 25 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న కోర్టు భవనాల పనులను ఎమ్మెల్యేతో కలిసి పరిశీలించారు అలాగే 5'10 రూపాయలతో నిర్మిస్తున్న ఇరిగేషన్ పనులను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తో కలిసి పరిశీలించారు పట్టణంలోని 8 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ డివిజన్ కార్యాలయ పనులను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తో కలిసి పరిశీలించాడు అనంతరం వారు మాట్లాడుతూ కుత్తేదారులు నూతన భవనాలను సకాలంలో పూర్తిచేసి ప్రజల సౌకర్యార్థం అందజేయాలని తెలిపారు అనంతరం ఉత్తమ్ దంపతులను కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

**డి టీ ఎఫ్ జిల్లా అధ్యక్షులు బి. వెంకటేశం..**



శాలిగౌరారం జనవరి 9. జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని,సర్వీస్ లో ఉన్న టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని డి టీ ఎఫ్ జిల్లా అధ్యక్షులు భైరబోయిన వెంకటేశం డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపు మేరకు శాలిగౌరారం మండలం పెర్కకొండారం జడ్పి స్కూల్ లో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమం లో జిల్లా డిటిఎఫ్ అధ్యక్షులు భైరబోయిన వెంకటేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ,జాతీయ పెన్షన్ పథకం రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలని, పాఠశాలల విలీనం మూసివేతను తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమం లో శాలిగౌరారం మండల శాఖ ప్రధాన కార్యదర్శి కే. యాదగిరి ఉపాధ్యాయులు లింగారెడ్డి, వెంకన్న, రమేష్, అల్లావుద్దీన్,తహరుల్లా తదితరులు పాల్గొన్నారు.

# ఆహార ఉత్పత్తి కేంద్రాలపై విస్తృత దాడులు నిర్వహించాలి

**నల్లగొండ కలెక్టర్ ఆదే శాలు**



**ప్రజా దీవెన, నల్లగొండ:** ప్రజలకు సు రక్షితమైన ఆహారాన్ని అందించడం లో భాగంగా ఆహార భద్రత అధికా రులు హెూటల్లు, దాబాలు, తిను బండారాలు, ఆహార ఉత్పత్తుల కేం ద్రాలపై విస్తృత తనిఖీలు, దాడులు నిర్వహించాలని జి ల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం తన చాంబర్ లో నిర్వహించిన జిల్లా స్థా యి ఆహార భద్రత సలహా కమిటీ స మావేశంలో ఆయన మాట్లాడారు. ఆహార భద్రత అధికారులు జిల్లా లోని అన్ని పాఠశాలలు,హాస్టళ్లు, అంగన్వాడి కేంద్రాలు ,ప్రభుత్వ ఏరియా ఆసుపత్రుల నుండి ఆహార శాంపిల్లు సేకరించాలని ఆదేశించారు. కాంట్రాక్టు కాటరింగ్ ఉన్న ప్రతి సంస్థ నుండి ప్రతినెల ఒకసారైనా శాంపి ల్లు సేకరించాలని,ఆహార నాణ్యత పౌష్టికాహార విలువలను తనిఖీ చే యాలన్నారు. ఒకవేళ ఎవరైనా కల్తీ ఆహారం అమ్ముతున్నట్లయితే కేసు లు నమోదు చేయాలని చెప్పారు. ప్రజలు కల్తీ ఆహారం వల్ల అనారో గ్యం పాలు కాకుండా ఆహార భద్రత అధికారులు తనిఖీలు నిర్వహించి విస్తృత ప్రచారం నిర్వహించాలని చెప్పారు. అలాగే అన్ని పాఠశాల లు, రెసిడెన్షియల్ స్కూళ్లు, హాస్ట ళ్లు, అంగన్వాడి కేంద్రాలకు ఎఫ్ఎస్ ఎస్ ఏ ఐ లైసెన్సులు జారీ చేయాల ని,మే చివరి నాటికి జిల్లాలోని అ న్ని అంగన్వాడీలు, పాఠశాలలు ఎ ఫ్ఎస్ ఎస్ ఏ ఐ సర్టిఫికెట్ కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలకు ఎఫ్ఎస్ ఎస్ ఏఐ ధ్రువపత్రం జారీ విషయమై ఎంఈఓ లు కాంప్లెక్స్ హె డ్మాస్టర్ల తో సమావేశం నిర్వహించి దరఖాస్తు, శిక్షణ ఇవ్వాలని, కాంప్లె క్స్ హెచ్ఎంలు హెడ్మాస్టర్లకు ఈ వి షయంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. అలాగే రహదారి 65 జాతీయ రహదారిపై ఉన్న హెూట ల్లు ,దాబాలను ఆకస్మిక తనికీలు, దాడులు నిర్వహించి ఆహారాన్ని త నిఖీ చేయాలని చెప్పారు.ఇదివరకు కేసులు నమోదు చేసిన వారికి నోటీ సులు జారీ చేయాలని, పాఠశాలల్లో ఆహార వస్తువుల భద్రత, నిలువలో ఉన్న సమస్యలను పరిష్కరించాల ని, కల్తీ ఆహారంపై ఎక్కడైనా ఫిర్యా దులు వస్తే ఖచ్చితమైన చర్యలు తీ సుకోవాలని ఆదేశించారు. నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రితో పాటు, ఏరియా ఆసుపత్రులలో సం బంధిత సూపరింటిండెంట్లు, అంద రితో కలిపి నెలకు ఒకసారి విధిగా సమావేశాలు నిర్వహించాలని, అ లాగే జిల్లా జైలులో సైతం ఎఫ్ ఎస్ ఐ లైసెన్స్ ఇవ్వాలని అన్నారు. సంక్రాంతిని దృష్టిలో ఉంచుకొని 65 వ జాతీయ రహదారిపై హెూటల్లు, దాబాలలో నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేసే విధంగా తనిఖీలు ని ర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీని వాస్, అదనపు ఎస్పీ రమేష్, అసి స్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి, ఫుడ్ సేఫ్టీ అధికారి శివశంకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి , సంక్షమ అధికారి కృష్ణవేణి, జిల్లా వై ద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పు ట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వేణుగో పాల్ రెడ్డి తదితరు లు హాజరయ్యారు.

# చెరువుగట్టు బ్రహ్మోత్సవాలకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు

**భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి**





**ప్రజా దీవెన, నార్కట్ పల్లి:** ఈనెల 23 నుండి 30 వరకు నిర్వ హించ నున్న చెరువుగట్టు శ్రీ పార్వతీ జడ ల రామలింగేశ్వర స్వామి బ్ర హ్మో త్సవాల సందర్భంగా భక్తులకు ఎ లాంటి అసౌకర్యం కలగకుండా అ వసరమైన అన్ని ఏర్పాట్లు చేయా లని భువనగిరి పార్లమెంట్ సభ్యు లు చామల కిరణ్ కుమార్ రెడ్డి అ న్నారు. శుక్రవారం నకిరేకల్ శాస న సభ్యులు వేముల వీరేశం, డైరీ డె వ లప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి .చం ద్ర శేఖర్, అదనపు కలెక్టర్ జే. శ్రీనివా స్, జిల్లా అధికారులతో కలిసి చెరు వుగట్టు పార్వతి జడల రామలింగే శ్వర స్వామి దేవాలయ ఆవరణలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమావే శం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ చామల కిరణ్ కు మార్ రెడ్డి మాట్లాడుతూ బ్రహ్మోత్స వాలకు హాజరయ్యే భక్తులను అం చనా వేసి అందుకు తగ్గట్టుగా ఏ ర్పాట్లు చేయాలని అన్నారు. బ్ర హ్మోత్సవాల సందర్భంగా చెరువు గట్టు పై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ,కంట్రోల్ రూమ్ కి వచ్చే ఫిర్యాదులు అన్నింటిని ఎప్పటిక ప్పుడు పరిష్కరించేందుకు యం త్రాంగాన్ని ఏర్పాటు చేయాలని అ న్నారు. చేరువుగట్టు దేవాలయాని కి ఎంతో ప్రాముఖ్యత ఉందని, హైద రాబాద్ తో పాటు, ఇతర ప్రాంతాల నుంచి భక్తులు వస్తారని, అంతేగాక భక్తులు నిద్ర చేయడం ఇక్కడ అల వాటుగా ఉందని, అందువల్ల భక్తు లకు అవసరమైన ఏర్పాట్లలో ఎ లాంటి లోటుపాట్లు లేకుండా చూ డాలన్నారు. బ్రహ్మోత్సవాలపై విస్తృ త ప్రచారం కల్పించాలని, హయత్ నగర్ నుండి చెరువుగట్టు వరకు ప్ర త్యేక బస్సులు నిర్వహించాలని ఆ ర్టీసీ అధికారులతో కోరారు. అలాగే బ్రహ్మోత్సవాల సందర్భంగా ట్రాఫిక్ నియంత్రించాలని, మద్యం, మత్తు పదార్థాల వంటివి లేకుండా చూడా లని ,పార్కింగ్ లో భక్తులు ఇబ్బందు లు పడకుండా చర్యలు తీసుకోవా లని అన్నారు.చెరువుగట్టు శ్రీ పా ర్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధికి అవసర మైతే పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యం తో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని, ఈ దేవాలయా నికి స్వయం సమృద్ధి ఉ న్నందున భవిష్యత్తులో ఎంతో అభివృద్ధి చెం దే అవకాశం ఉందన్నారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సమావేశానికి అధ్యక్షత వ హించి మాట్లాడుతూ ఉమ్మడి న ల్గొండ జిల్లాలో యాదగిరిగుట్ట త ర్వాత అతిపెద్ద దేవాలయం చెరు వుగట్టు పార్వతి జడల రామలింగే శ్వర స్వామి దేవాలయం అని అ న్నారు. ప్రతి అమావాస్యకు 50 వేల వరకు భక్తులు ఇక్కడ నిద్ర చేస్తా ర ని, ఏళ్ల తరబడి ఈ దేవాలయంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జ రుగుతున్నదని, అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరు కలిసి ఈ సం వత్సరపు బ్రహ్మోత్సవాలను విజ యవంతం చేయాలని కోరారు. శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వా మి దేవాలయానికి వంద కోట్ల రూ పాయలతో మాస్టర్ ప్లాన్ రూపొం దించడం జరిగిందని, వచ్చే నెలలో ఈ పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ద్వారా శంకుస్థాపనకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ప్రతి సంవత్సరం దేవాలయం ద్వారా 15 కోట్ల రూపాయల ఆదాయం వస్తు న్నట్లు ఆయన వెల్లడించారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మా ట్లా డుతూ ఈనెల 23 నుండి జరిగే శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వా మి బ్రహ్మోత్సవాలకు లక్షల సంఖ్య లో భక్తులు వచ్చే అవకాశం ఉన్నం దున అన్ని శాఖల సమన్వయంతో ఎలాంటి సమస్యలు రాకుండా బ్ర హ్మోత్సవాలను విజయవంతం చే యాలన్నారు. సిసిటీవీలను కమాం డ్ కంట్రోల్ రూమ్ కు టై అప్ చేయా లని, గుట్టపైన, పార్కింగ్ వద్ద హెల్ప్ డేస్క్ ఏర్పాటు చేయాలని, కింది నుండి దేవాలయానికి వెళ్లే రహదా రి ఇబ్బందులు లేకుండా గుంతలు పూడ్చాలని అన్నారు. సమావేశం అనంతరం ఆయన అధి కారులతో మాట్లాడుతూ ఏడు రోజు లపాటు నిర్వహించే బ్రహ్మోత్సవా లు పూర్తిగా విజయవంతం చేసేం దుకు రూట్ ప్లాన్ తయారు చేయా లని, భక్తులు పార్కింగ్ లో దిగినప్ప టి నుండి దర్శనం చేసుకుని తిరిగి పార్కింగ్ కు వచ్చేవరకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్ని రకాల ప్రణాళికలు రూపొందించా లని, బ్రహ్మోత్సవాల సందర్భంగా 26 ఉదయం నిర్వహించే కళ్యాణో త్సవం ఆరోజు ప్రముఖులకు ఎ లాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని, తగినంత బ్యారికే డింగ్ ఏర్పాటు చేయాలని, కళ్యాణ ఉత్సవాన్ని తిలకించేందుకు భక్తుల కు షామీనాలు, లైవ్ స్క్రీన్ ఏర్పా టు చేయాలని ,వాలంటీర్స్ ఏర్పా టు చేయాలని అన్నారు. ఈ నెల 21లోగా పనులన్నిటిని పూర్తి చేయాలని ఆయన ఆదేశిం చారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీని వాస్ ,ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, డిఎ స్పి శివరామిరెడ్డి, దేవాల య ఈవో మోహన్, నార్కెట్ పల్లి తహసిల్దార్ వెంకటేశ్వరరావు, సర్పంచ్ కృష్ణ, ప్రధాన అర్చకులు రామలింగేశ్వర శర్మ, జిల్లా అధికా రులు, ప్రజాప్రతినిధులు హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు బ్రహ్మోత్స వా లలో వారి శాఖ ద్వారా నిర్వహించే కార్యక్రమాలు వివరించారు.

# నీళ్ల కోసం గ్రామపంచాయతీ ఎదుట ఖాళీ బిందెలతో మహిళల ధర్నా

**రెండు నెలలుగా నీళ్లు రావడంలేదని మహిళల ఆవేదన**

**పట్టించుకోని అధికారులు మరియు గ్రామపంచాయతీ పాలకవర్గం**

**తమకు నీళ్లు అందించాలని మహిళల ధర్నా**



**ప్రజా దీవెన ...తుంగతుర్తి :** సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో గత రెండు నెలలుగా నీళ్లు రావడంలేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తూ శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలతో నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ రెండు నెలల నుండి నల్లాలు రాక నీళ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని అధికారులు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని అధికారులు మరియు గ్రామపంచాయతీ కార్యవర్గం నిమ్మకు నీరేత్తనట్లు గా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పండుగ దగ్గరికి వస్తున్న కనీసం వాడుకోవడానికి కూడా నీళ్లు లేక బోర్ల కానుండి బిందెలతో మోసుకుంటున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మరియు ఉన్నత అధికారులు వెంటనే స్పందించి తమకు నీళ్లు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మన్నూరు పూర్ణమ్మా, కటకం ఈశ్వరమ్మ , లింగమ్మ, తడకమళ్ల గంగమ్మ, తడకమళ్ల యాదమ్మా, తడకమళ్ల హేమలత, పానగంటి స్వప్న, కటకం రామ, జ్యోతి, కటకం రవి, బొంకూరి మల్లేష్ , తడకమళ్ల సోమయ్య పాల్గొన్నారు.

## నల్లగొండ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలో
# వచ్చే సంవత్సర ప్రవేశాల ప్రారంభం



**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** నల్ల గొండలోని నక్రేకల్ మైనారిటీ రెసి డె న్షియల్ జూనియర్ కాలేజీలో MEC & CEC గ్రూప్ లో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల ప్రారంభం సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అస్మా షాహీన్ అధ్యక్షతన నిర్వా హకవర్గం ఆధ్వర్యంలో విస్తృత స్థా యి అవగాహన సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశంలో కళా శాలలో విద్యార్థినులకు అందిస్తున్న విద్యా, వసతి, నైతిక విలువలతో కూడిన సౌకర్యాలపై సమగ్రంగా వి వరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థి నులకు నాణ్యమైన ఆధునిక వి ద్యతో పాటు ధార్మిక విద్య, పంచ కాల ప్రార్థనల క్రమబద్ధమైన ఏర్పా టు తో పాటు నైతిక విలువల బోధ న, క్రీడలతో శారీరక దృఢత్వాన్ని పెంపొందించే కార్యక్రమాలను ప్రో త్సహిస్తున్నట్లు తెలిపారు. జూనియర్ కాలేజీ స్థాపన నాటి నుంచి రాష్ట్ర స్థాయిలో విశేషమైన విద్యా విజయాలు సాధించడమే కా కుండా, సంస్థ ప్రతిష్ఠ కూడా క్రమం గా పెరుగుతూ వస్తోందని పేర్కొ న్నారు. కళాశాలలో అనుభవ జ్ఞు లైన, కుశలమైన అధ్యాపకుల పర్య వేక్షణలో నాణ్యమైన బోధన అం దించబడుతున్నదని, విద్యార్థిను ల కు పోషకాహారం, మెరుగైన వసతి సదుపాయాలు, సురక్షత వాతావర ణంతో పాటు అన్ని ఆధునిక సౌక ర్యాలు అందుబాటులో ఉ న్నాయని వివరించారు. విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక వి లువలు, వ్యక్తిత్వ వికాసానికి ప్రత్యే క ప్రాధాన్యత ఇస్తూ, విద్యార్థినుల ను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడ మే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలి పారు. రాష్ట్ర ప్రభుత్వం, సొసైటీ ద్వారా అందిస్తున్న సౌకర్యాలను మైనారిటీ వర్గాల విద్యార్థినులు పూ ర్తిగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదే సమయంలో పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా అ వగాహన కార్యక్రమాలు నిర్వహిం చి ఎక్కువ సంఖ్యలో విద్యార్థినుల ప్రవేశాలు సాధించేందుకు మైనారిటీ నాయకులు, విద్యావేత్తలు, సామా జిక కార్యకర్తలు సమిష్టిగా సహకరిం చాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కోఆర్డినేటర్ సురే ష్, సీనియర్ జర్నలిస్ట్ మహమ్మద్ జుబేర్ అహ్మద్ ఖాన్, విద్యా నిపు ణులు మహమ్మద్ జాఫర్, డాక్టర్ ఎ.ఏ. ఖాన్, మైనారిటీ నాయకులు ఖ్వాజా హౌస్ ముహియుద్దీన్, హా షిం బాబా, జియా ఉద్దీన్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినుల తల్లి దండ్రులు, ఇతర ప్రముఖులు పా ల్గొన్నారు. సమావేశం ముగింపులో కళాశాల మరింత అభివృద్ధి చెందా లని, విద్యార్థినులు విద్యారంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించా లని ఆకాంక్షస్తూ శుభాకాంక్షలు తెలి యజేశారు.

## ఏసీబీకి చిక్కిన గానుగ బండ గ్రామకార్యదర్శి కృష్ణ



**ప్రజా దీవన, తుంగతుర్తి:** తుంగతుర్తి మండల పరిధిలోని గానుబండ గ్రామ పంచాయతీ కార్యదర్శి బరప టి కృష్ణ రూ. 6వేలు రూపాయలు ఓ వ్యక్తి నుండి లంచం తీసుకుం టుండగా ఏసీబీ అధికారులు వల పన్ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న సంఘటన శుక్రవారం చోటుచేసు కుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎ సిబి డిఎస్పి జగదీష్ చంద్ర తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఇటీవల నూతనంగా ఇంటి నిర్మాణం చేశా డు. అట్టి ఇంటికి ఇంటి నెంబర్ కా వాలని సంప్రదిస్తే రూ.6 వేలు లం చం ఇస్తేనే పని పూర్తవుతుందని చె ప్పడంతో అతను ఏసీబీ అధికారు లను ఆశ్రయించాడని తెలిపారు. దీంతో అతడు ఫిర్యాదు మేరకు ఏ సీబీ అధికారులు గ్రామపంచాయతీ కార్యాలయంలో సదరు నగదు తీ సుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కుక్కడం గ్రామంలో ఇంటి వద్ద ఆఫీసుల్లో సోదాలు జరుపుతు న్నామని అతడి పై అధికారి ఎంపీడీ వోను పిలిచి విచారిస్తున్నామని కృ ష్ణను కోర్టులో హాజరు పరుచనున్న ట్లు తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ అ ధికారి పనుల కోసం లంచం అడిగి తే 1064 నెంబర్ కు ఫోన్ చేయా ల ని వారి పేరు గోప్యంగా ఉ ంచుతా మని తెలిపారు. అదే సమయంలో ఏసీబీ తెలంగాణ ట్విట్టర్ లో కూడా ఫిర్యాదు చేయవచ్చని సూచిం చా రు.

## క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం



**శాలిగౌరారం :** క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని శాలిగౌరారం సర్పంచ్ గుజలాల్ శేఖర్ బాబు అన్నారు. శు క్రవారం శాలిగౌరారం మండల కేంద్రం లో బాలిశెట్టి గూడెం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి నల్గొండ జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా శేఖర్ బాబు మాట్లాడుతూ క్రీడల ద్వారా యువత శారీరరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని, ప్రశాంత వాతావరణంలో క్రికెట్ పోటీలను నిర్వహించుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ ఛైర్మెన్ బుడిగె శ్రీనివాసులు, కాంగ్రెస్ జిల్లా నాయకులు చింత ధనుంజయ్, బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ జమ్ము రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొల్లికొండ గణేష్, వార్డు మెంబర్లు బండారు స్వాతి-దనుంజయ్, తాందారి వాణి-వెంకటేష్, గండమల్ల నగేష్, బల్లెం రాములు, నిర్వాహకులు తాటిపాముల హేమాద్రి, బట్ట రఘు, బట్ట కిరణ్, మాగి బిక్ష పతి, బట్ట అనిల్, తోటకూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## వల్లాల మోడల్ స్కూల్‌లో మాక్ పార్లమెంట్ ప్రదర్శన



**శాలిగౌరారం :** శాలిగౌరారం మండలం వల్లాల ప్రభుత్వ మోడల్ స్కూల్ లో శుక్రవారం మాక్ పార్లమెంటు ను విద్యార్థులు నిర్వహించారు. విద్యార్థులు ఎంతో చక్కగా, అద్భుతమైన నైపుణ్యంతో మాక్ పార్లమెంటును ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమోహన్, సోషల్ డిపార్ట్మెంట్ ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## ఆగిపోయిన మిషన్ భగీరథ వల్లే తుంగతుర్తి లో మంచినీటి సమస్య

**మంచిది ట్యాంకర్ల ద్వారా వార్డుల్లో మంచినీటి సరఫరా**

**తుంగతుర్తి సర్పంచ్ మల్లెపాక సాయిబాబు**



**ప్రజా దీవెన, తుంగతుర్తి :** తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో గత సర్పంచుల పదవీకాలం ముగిసిన అనంతరం నుండి మంచినీటి సమస్య నెలకొందని ముఖ్యంగా మిషన్ భగీరథ పథకం ద్వారా వచ్చే మంచినీరు ఆగిపోయిందని తుంగతుర్తి సర్పంచ్ సాయిబాబు అన్నారు . శుక్రవారం సాయిబాబు మాట్లాడుతూ తుంగతుర్తి పట్టణంలో 14 వార్డులు ఉన్నాయని అన్ని వార్డులకు నీటి సరఫరా గత సర్పంచ్ హయాంలో జరిగిందని సర్పంచుల పాలన ముగిసిన తర్వాత గ్రామంలోని కనెక్షన్లు కొన్ని డమ్మీ చేశారని ప్రస్తుతం వాటన్నిటిని మ-రమ్మతు చేస్తున్నామని అన్నారు. మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడం వల్ల గ్రామంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. ప్రస్తుత గ్రామంలో అన్ని వార్డులలో అందుబాటులో ఉన్న ట్యాంకర్లతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నీటి సరఫరా చేస్తున్నామని కొంతమంది కావాలని మంచినీరు అందడం లేదని అంటున్నారని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుండి గ్రామంలో వీధులన్నిటిని పరిశుభ్రంగా ఉంచే విధంగా అలాగే మంచినీటి సౌకర్యం కోసం కనెక్షన్లను పునరుద్ధరిస్తూ పనులు చేస్తున్నామని అన్నారు . కొద్ది రోజులలో తుంగతుర్తి లో మంచినీటి సమస్యను అధికారుల సహాయంతో పునరుద్ధరిస్తామని సాయిబాబు అన్నారు . ప్రజలు తమకు సహకరించి ట్యాంకర్ల ద్వారా వచ్చే మంచినీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అడ్లూరు గ్రామపంచాయతీ మొదటి పాలకవర్గం సమావేశం



**ప్రజా దీవెన, కోదాడ :** మండల పరిధిలోని అడ్లూరు గ్రామ పంచాయతీ మొదటి పాలకవర్గం సర్పంచ్ గువ్వల శిరీష వెంకట్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ సభలో పాలకవర్గం తో కలిసి ఏకగ్రీవంగా తీర్మానం ప్రతిపాదించారు పులిచింతల ఆర్ అండ్ ఆర్ సెంటర్ లో నుంచి అక్రమ పద్ధతిలో బదిలీ అయిన ప్లాట్లను రద్దు చేసి గ్రామానికి చెందిన 18 సంవత్సరాల నిండిన యువతి యువకులకు ఇవ్వాలని మిగిలిన ప్లాట్లను గ్రామపంచాయతీ క్రిందకు తీసుకురావాలని సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా తీర్మానం చేసి జిల్లా కలెక్టర్ గారికి మరియు హుజూర్ నగర్ ఆర్డీవో పంపించడం జరిగింది, గ్రామంలో ఉన్న యుపిఎస్ స్కూలును గురుకుల పాఠశాలగా మార్చి గ్రామానికి చెందిన పిల్లలకు పరీక్షలు నిర్వహించకుండా అడ్మిషన్లు లకు అవకాశం కల్పించాలని తీర్మానం చేసి కలెక్టర్ పంపించడం జరిగింది పట్టాలు లేకుండా ఇల్లు కట్టుకున్న వాళ్లకు నోటీసులు పంపించవలసిందిగా తీర్మానించడం జరిగింది గ్రామపంచాయతీ వాటర్ పైపులైనుకు మోటర్లు పెట్టిన వాళ్లకు తొలగించవలసినదిగా నోటీసులు పంపించాలని తీర్మానం చేశారు కరెంటు స్తంభాలకు బల్బులు వెయ్యాలని తీర్మానం చేశారు, గ్రామంలో రోడ్ల పక్కన ఉన్న కంప చెట్లను తొలగించవలసినదిగ తీన్మార్ చేసి పనులు వెంటనే చేపట్టాలని అధికారులను కోరారు

## విద్యార్థులు చదువుతోపాటు సంస్కృతి సాంప్రదాయాలను అలవర్చుకోవాలి

**విద్యా భారతి స్కూల్ ప్రిన్సిపల్ పి. మల్లయ్య**



**ప్రజా దీవెన... తుంగతుర్తి :** విద్యార్థులు చదువుతోపాటు సంస్కృతి సాంప్రదాయాలను అలవర్చుకోవాలని శ్రీ విద్యా భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ పీ, మల్లయ్య అన్నారు శుక్రవారం పాఠశాలలో సంక్రాంతి సంబరాలువిద్యార్థులతో కలిసి వైభవంగా నిర్వహించారు, ఈ వేరకు విద్యార్థులు, భోగి మంటలు తో పాటు ముగ్గులపోటిలు నిర్వహించారు, పాఠశాల లో పండుగ వాతావరణం నెలకొంది, ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు గోపాల్, సురేష్, రామచంద్రూ, రమేష్, ఈరోజీ, అనిత సునీత, సరిత, ఉమా, రాధ, స్వప్న, తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు

## ఇటుకులపహాడ్‌లో వ్యవసాయ విద్యుత్ మోటర్లు, కేబుల్ వైర్ చోరీ

**శాలిగౌరారం :** శాలిగౌరారం మండలం ఇటుకులపహాడ్ గ్రామంలో గ్రామ పంచాయితీ మంచినీటి బోరు మోటర్ తో పాటు 8 మంది రైతుల వ్యవసాయ బావుల విద్యుత్ మోటర్లు, కేబుల్ వైర్లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు గ్రామ సర్పంచ్ ఇంద్రకంటి సుమలత-శ్రీనివాస్ శాలిగౌరారం పోలీస్ స్టేషన్ లో శుక్రవారం పిర్యాదు చేసింది. గ్రామానికి చెందిన అల్లి సైదులు( మాజీ సర్పంచ్ ), దండంపల్లి వెంకన్న, కాంచాని సత్తమ్మ, అక్కినేపల్లి శ్రీనివాస్ ( మాజీ ఎంపీటీసీ), దండంపల్లి శ్రీనివాస్, అక్కినేపల్లి మురళీ, భీనబోయిన అచ్చయ్య, నారగాని కృష్ణమూర్తికి చెందిన విద్యుత్ మోటర్లను, కేబుల్ వైర్లను గుర్తు తెలియని దొంగిలించినట్లు తెలిపారు. వెంటనే విచారణ చేపట్టి దొంగలను గుర్తించి కఠినంగా శిక్షంచాలని ఆమె కోరారు.

## మట్టి నమూనాలపై పాఠశాల విద్యార్థులకు అవగాహన



**ప్రజా దీవెన... తుంగతుర్తి :** మట్టి నమూనాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని వ్యవసాయ శాఖ అధికారులు అన్నారు, శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ గర్ల్స్ హై స్కూల్ అండ్ కాలేజ్ నందు విద్యార్థులకు స్కూల్ సాయిల్ హెల్త్ ట్రైనింగ్ ప్రోగ్రాం లో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు మట్టి నమూనాలను ఏ విధంగా సేకరించాలి అనే దానిమీద అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తమ నేల ఆరోగ్యాన్ని తెలుసుకొని సరైన పోషకాలను వాడటం ద్వారా దిగుబడి పెంచుకోవడానికి మరియు ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవడానికి సహాయపడుతుంది. అని అన్నారు, ప్రోగ్రాం ద్వారా నేల పరీక్ష చేసి పంటకు అవసరమైన పోషకాలు గురించి రైతులకు సలహాలు ఇస్తారని తద్వారా రసాయనిక ఎరువుల వాడకం తగ్గి భూసారం పెరిగి రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ సంధ్యారాణి మరియు వైస్ ప్రిన్సిపల్ ఆశాజ్యోతి ,వ్యవసాయ విస్తరణ విస్తరణ అధికారులు పి జోష్ణ , హిమబిందు, సాయి శ్రీజన మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్‌ను ఘనంగా సర్మంచినా ప్రజలు అధికారులు



**ప్రజా దీవెన దేవరకొండ** ఉమ్మడి నేరేడు గుమ్మ మండలంలోని బుగ్గ తండ గ్రామం ప్రజలకు సేవ చేయడానికి అనేక రోజుల నుండి లోటావత్ సుజాత రఘునాయక్ గ్రామంలో ప్రజా సేవకుడిగా పనిచేస్తూ ..నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లోటావత్ సుజాత రఘునాయక్ ను నేరేడు గుమ్మ మండలం అధికారులు ఘనంగా సన్మానించారు అనంతరం ఆయన మాట్లాడుతూ పదవి కోసం కాదు గ్రామ అభివృద్ధి కోసం ప్రజల సేవ చేయడానికి ప్రజల ముందుకు వచ్చానని ఆయన తెలిపారు అధికారులు ఆయనను ఘనంగా సన్మానించారు మర్యాదపూర్వకంగా కలిసి నేరేడు గుమ్మ మండలంలోని నూతనంగా ఎన్నికైన పాలకవర్గాన్ని అధికారులు ప్రజలు విచ్చేసి ఘనంగా సర్పంచ్ లోటావత్ సుజాత రఘునాయక్ ను ఘనంగా సన్మానించిన ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజలు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని..తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయిలో ఆంగ్లం ఒలంపియాడ్‌కు ఎంపికైన దర్శిష్ భార్గవ్



**శాలిగౌరారం :** శాలిగౌరారం మండలం లోని వల్లా ల ప్రభుత్వ మోడల్ స్కూల్ లో ఎనిమిదొవ తరగతి చదువుతున్న వి.దర్శిశ్ భార్గవ్ తెలంగాణ ఆంగ్లం ఒలింపియాడ్ పోటిల్లో రాష్ట్ర స్థాయిలో ఎంపికయ్యాడని గైడ్ టీచర్, జిల్లా ఇంగ్లీష్ డిఆర్ చిత్తలూరి సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కృష్ణ మోహన్, ఉపాధ్యాయులు రవికుమార్, శ్రీరాములు, తదితర ఉధ్యాయులు ఒలింపియాడ్ విజేత వి. దర్శిష్ భార్గవ్ కు, గైడ్ టీచర్ సత్యనారాయణ ను అభినందించారు.

# కత్రం ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

**కత్రం శ్రీకాంత్ రెడ్డి సేవలు వెలకట్టలేనివి: సుబ్బారావు**



**ప్రజా దీవెన, కోదాడ :** కత్తరం శ్రీకాంత్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు వెలకట్టలేనివని కోదాడ ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావు కోదాడ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి లు అన్నారు. శుక్రవారం కత్రం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బైపాస్ లో గల గ్రౌండ్ లో కత్రం ప్రీమియర్ లీగ్ 4 క్రికెట్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ వైద్యులు జాస్తి సుబ్బారావు, ఎర్నేని వెంకటరత్నం బాబు, డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, రాజమోహన్ రెడ్డి, మ-ుత్తవరపు పాండురంగారావు లు ముఖ్య అతిథులుగా పాల్గొని క్రికెట్ టోర్నమెంట్ ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కత్రం శ్రీకాంత్ రెడ్డి అభిజ్ఞా రెడ్డి లు ఇతర దేశాలలో ఉంటూ సొంత గ్రామానికి, సొంత నియోజకవర్గానికి సేవ చేయాలనే సంకల్పంతో కత్రం ఫౌండేషన్ ఏర్పాటుచేసి గత మూడు సంవత్సరాలు క్రికెట్ పోటీలను విజయవంతంగా పూర్తి చేసుకొని నాలుగో సంవత్సరంలోకి అడుగుపెట్టినందుకు కత్రం ఫౌండేషన్ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు . కత్రం ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడల్లో కాకుండా విద్యపై ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎంతోమంది పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి బాసటగా నిలిచి వారిని ఉన్నత శిఖరాలు అధిరోహించటానికి ఫౌండేషన్ ఎనలేని కృషి చేస్తుందని కొనియాడారు. కత్రం ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెల్త్ మొబైల్ వ్యాన్ ఏర్పాటుచేసి దాంట్లో డాక్టర్లను హెల్త్ సిబ్బందిని ఏర్పాటుచేసి గ్రామాలలో ఎంతోమందికి ఆరోగ్య విషయంలో బాసటగా నిలుస్తున్నారని అన్నారు. కత్రం విద్యా చేయూత కార్యక్రమంలో భాగంగా హైదరాబాదులో ఎంబిబిఎస్ మూడో సంవత్సరం చదువుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మెడికల్ విద్యార్థి పిడమర్తి రంజిత్ కు రూ. 25 వేల ఆర్థిక సాయం చెక్కును అందించారు. అలాగే ఇటీవల ఇండో- నేపాల్ గేమ్స్ లో గోల్డ్ మెడల్ సాధించిన వడ్డేబోయిన సతీష్ కుమార్, జాతీయస్థాయి మాస్టర్ ఆర్ట్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన మేళ్లచెరువు కార్తీక్ రాజును సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ సీఐ శివ శంకరనాయక్, పి సత్తిబాబు, కృష్ణారెడ్డి, కృష్ణాపురం సర్పంచ్ జ్ఞానెందర్ రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు, ముత్తవరపు రామారావు, వీరారెడ్డి, కత్రం చారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధులు కత్రం కిరణ్ రెడ్డి, బుడిగ రామాంజనేయులు, ముడియాల సత్యనారాయణ రెడ్డి, వేనేపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.


# కత్రం ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోల్డ్ మెడల్ సాధించిన కార్తీక్ రాజుకు సన్మానం



**ప్రజా దీవెన, కోదాడ :** అనంతగిరి మండల పరిధిలోని వాయిల సింగవరం గ్రామానికి చెందిన మెళ్ళచెర్వు కార్తీక్ రాజు ం/శీ చిన్న భిక్షం, ఇటీవల ముంబయి లో జరిగిన అతి పెద్ద మాస్టర్ అర్ట్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా శుక్రవారం పట్టణమ-ంలోని కత్రం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో, ప్రముఖ వైద్యులు డాక్టర్ సుబ్బారావు , ముత్తవరపు పాండురంగారావు, ఎర్నేని వెంకటరత్నం, ముడియాల సత్యనారాయణ రెడ్డి,పెదనాటి వెంకటేశ్వరరావు, చేతుల మీదుగా కార్తీక్ రాజు ను సాలువ పూల బొకే తో ఘనంగా సన్మానించారు

# పదవి కోసం కాదు గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం

**గ్రామ సర్పంచ్ శివకుమార్ నాయక్**



**ప్రజా దీవెన దేవరకొండ :** నేరడు గుమ్మ మండలంలోని దాసర్లపల్లి గ్రామపంచాయతీ సర్పంచిగా కేతావత్ శివకుమార్ నాయక్ .నేను మన గ్రామాన్ని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకువెళ్లి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి ప్రజా పక్షన ప్రశ్నించే గొంతు సర్పంచ్ మీ ముందుకు వచ్చాను.. పదవి కోసం కాదు పంచాయతీ అభివృద్ధి కోసం . అదేవిధంగా ప్రజలతో సంహితంగా ఉంటూ పారదర్శక పాలన అందించడం ద్వారా గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఆయన తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన దాసర్లపల్లి గ్రామ సర్పంచ్ కేతావత్ శివకుమార్ నాయక్ గారిని గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఐసు నాయక్. కేతావత్ నరేష్ ..ఉప సర్పంచ్ రాజేశ్వరి పాండు నాయక్. కేతావత్ రమేష్ నాయక్ కేతావత్ బాబు నాయక్ గ్రామపంచాయతీ సంబంధించిన వివిధ నాయకులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకద్ర లక్ష్మపల్లిలో అంగరంగ వైభవంగా ముగ్గుల పోటీలు





**ప్రజా దీవెన, దేవరకద్ర:** దేవరకద్ర మండలం లక్ష్మ పల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు , స్వామి వివేకానంద జయంతివేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించా రు. పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ అ శ్విని చంద్రశేఖర్ అభ్యర్థన మేరకు మహబూబ్ నగర్ కు చెందిన మోని క డిజిటల్ అధినేత లయన్ ప్రతాప్ రెడ్డి సౌజన్యంతో లక్ష్మ పల్లి ప్రాథ మి క పాఠశాలలో నిర్వహించిన ము గ్గుల పోటీలు అందరిని ఆకర్షించా యి. తెలుగుదనం ఉట్టిపడేలా, సం ప్రదాయాలను గౌరవిస్తూ, అంద మై న ముగ్గులు వేసి వాటిని రంగులతో అలంకరించారు. తెలుగు సంస్కృతి ఉట్టి పడేలా భోగి మంటలు, గొబ్బె మ్మలు హరిదాసు చిత్రాలు వంటి అందమైన రంగవల్లులు తీర్చిదిద్దా రు. అందమైన, ఆకర్షణీయంగా, సందేశా త్మకమైన ముగ్గులు వేసి విద్యార్థులు తమ ప్రత్యేకతను చాటుకున్నారు. వివిధ రకాల ఆకృతులతో అందమైన ముగ్గులు వేయడంలో విద్యార్థినులు ఒకరికొకరు పోటీ పడ్డారు. కాగా ఈ ముగ్గుల పోటీల ప్రధానోత్సవ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పెద్దమోని లక్ష్మ ఆంజనేయులు, ఉప సర్పంచ్ కవితలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థినులు వేసిన ముగ్గులను తిలకించి ముగ్ధులయ్యారు. ముగ్గుల పోటీల్లో విజేతలు గా నిలిచిన సౌమ్య, వైష్ణవి లకు ప్రథమ బహుమతి, శ్వేత మహంతి, ఇందులకు ద్వితీయ, అఖిల, తనుజ శ్రీ లకు తృతీయ బహుమతులులభించాయి .అమూల్య, అర్చనలకు ప్రోత్సాహక బహుమతులు లభించాయి.

పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్ అభ్యర్థన మేరకు మోనిక డిజిటల్ అధినేత ప్రతాప్ రెడ్డి సహకారంతో విజేతలకు గ్రామ సర్పంచ్ పెద్దమోని లక్ష్మ ఆంజనేయులు, ఉప సర్పంచ్ కవిత లు బహుమతులను ప్రదానం చేసిఅభినందించారు. అనంతరం లయన్ అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థుల్లో పెంపొందించేందుకు పాఠశాల స్థాయిలో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహబూబ్ నగర్ కు చెందిన మోనిక డిజిటల్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ యం కల్పన, ఉపాధ్యాయులు లయన్ అశ్విని చంద్రశేఖర్ ,విజయ లక్ష్మ, నాగేశ్వర్ రెడ్డి, గ్రామ పెద్దలు పెద్దమోని ఆంజనేయులు, వెంక ట్రా ములు, తదితరులు పాల్గొ న్నారు.

# విద్యార్థుల ఆత్మహత్యలకు ప్రభుత్వమే కారణం



**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** తెలం గాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధి కారంలోకి వచ్చినప్పటి నుంచి నేటి వరకు దాదాపు 100కు పైగా విద్యా ర్థులు ఆత్మహత్యలు చేసుకోవడం జరిగిందని బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధా న కార్యదర్శి బొమ్మరబోయిన నాగా ర్జున ఆరోపించారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని వీటి కాలనీలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల ఆత్మ హత్యలకు ముఖ్య కారణమైన సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించి ఇప్పటికైనా వి ద్యారంగంపై దృష్టి పెట్టి విద్యార్థులు బలవన్ మరణాలకు పాల్పడకుం డా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులపై క్రి మినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మరి ముఖ్యంగా నల్లగొండ జిల్లాలోని చర్లపల్లి లో ఉ న్న మహిళా డిగ్రీ సాంఘిక సంక్షమ కళాశాలలో ఎస్సీ విద్యార్థి బిల్డింగ్ మీద నుంచి దూకి ఆత్మహత్య చే సుకోవడం జరిగింది. గత మూడు రో జుల క్రితం ఎన్జీ కళాశాలలో డిగ్రీ చదువుతున్న బీసీ వసతి గృహం లో నివసిస్తున్న హేమశ్రీ అనే విద్యా ర్థిని బలవన్ మరణానికి పాల్పడ డం జరిగింది. ఇట్టి ఆత్మహత్యలు ఆపాలంటే తక్షణమే అన్ని గురు కుల వసతి గృహాలలో ఎస్సీ ఎస్టీ సంక్షమ హాస్టల్లో మానసిక వైద్య నిపుణులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. మరి ముఖ్యంగా గతంలో కేసీఆర్ గారు ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులు ఆర్థికంగా బలోపితం కావాలంటే విద్య ప్రమాణికంగా భావించి దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో 1100 పైసలకు గురుకుల పాఠశాలలో ఏర్పాటుచేసి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించారు. కానీ ఈరోజు సీఎం రేవంత్ రెడ్డి అయిన తర్వాత గురుకుల పాఠశాలలను మూతపడే విధంగా కుట్ర చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. ఈ కార్యక్రమం సం ఘం రాష్ట్ర కార్యదర్శి చల్లా కోటేష్ యాదవ్, ఇటికాల రాము, విన్నపరెడ్డి సైదిరెడ్డి,కుంటిగొర్ల లింగయ్య, దుబ్బాక రామకృష్ణ, రవీందర్ రెడ్డి,లింగస్వామి, శంకర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# సవాళ్లకు పరిష్కారాల సాధన దిశ గా పరిశోధనలు సాగాలి

## -డిఎస్ఐఆర్టి శాస్త్రవేత్త డా ఎన్ సత్యనారాయణ



ప్రజా దీవెన, నల్లగొండ టౌన్: సామా జిక కోణం ఉన్న అంశాలకు వివిధ సంస్థల ద్వారా ఎల్లప్పుడూ ప్రో త్సాహకం అందుతుందని, ఎంజీ యూలో జరిగిన అవగాహన సద స్సులో డి ఎస్ ఐ ఆర్ టి రిటైర్డ్ శాస్త్రవేత్త డా సత్యనారాయణ అన్నా రు. విశ్వవిద్యాలయ అధ్యాపకులు మరియు పరిశోధకులతో ముచ్చ టిస్తూ సవాళ్లకు పరిష్కారాలు కనుగొనే మానవీయ ప్రయత్నమే పరిశోధన ల ప్రధాన ఉద్దేశం కావాలని అన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు వారి వారి ఐక్యత పరిశోధన అంశాలు ప్రచురణలు మరియు ఎదుర్కొంటున్న సవాళ్లను అడిగి తెలుసుకున్నారు. ఈ అంశంపై పూర్తి స్థాయిలో ఈనెల 24న నిర్వహించనున్న కార్యక్రమంలో సవివరంగా వివరించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆచార్య శ్రీనివాసమూర్తి, ఆచార్య సాంబశివరావు, ఎన్సిసి కోఆర్డినేటర్ డా మారం వెంకటరమణారెడ్డి, ఆచార్య శ్రీలక్ష్మ, డా జయంతి, డా సంధ్యారాణి, డా మద్దిలేటి మౌనిక, తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ సదస్సుకు ఎంపికైన తెలుగు విద్యార్థులు



**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో స్నాతకొత్తర స్థా యిలో చదువుతున్న విద్యార్థులు మంద స్నేహిత, ధరంసోత్ లలిత లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూలు జిల్లాలోని క్లస్టర్ యూనివర్సిటీలో "21వ శతాబ్దపు మహిళల సాహి త్యం" సమాలోచన అనే అంశంపై జరుగుతున్న అంతర్జాతీయ సద స్సులో పత్ర సమర్పణ చేయడానికి ఎంపికయ్యారు. మంద స్నేహిత 'సా హిత్య విమర్శలో స్త్రీలు', లలిత గీతాంజలి రచించిన 'హస్బెండ్ స్టిచ్ క థలు – స్త్రీవాద దృక్పథం' అనే అంశంపై పత్ర సమర్పణ చేశారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ సదస్సులో స్నాతకోత్తర స్థాయి విద్యార్థులు ఎంపిక కావడాన్ని కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య అంజిరెడ్డి , తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ కె అరుణ ప్రియ , తెలుగు ఆధ్యాపకులు డాక్టర్ మ్యాతరి ఆనంద్, డాక్టర్ మద్దిరాల సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ సి అనిత కుమారి, సీనియర్ అధ్యాపకులు నరసింహ, అనిల్ కుమార్ మరియు తెలుగు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# మునుగోడులో ఇంటర్ కళాశాలలు ఏర్పాటు

## ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీకి రిప్రజెంటేషన్ ఇచ్చిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



మునుగోడు, రోమింగ్ న్యూస్: మునుగోడు నియోజకవర్గంలో ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలను ఏర్పాటు చేయాలంటూ హైదరాబాదులో ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య గారిని కలిశారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నియోజకవర్గంలోని మునుగోడు, చండూరు, మర్రిగూడెం, ఘట్టుప్పల్ మండల కేంద్రాలలో ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలు ఏర్పాటు చేయాలనీ ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య ను కలిశారు..మునుగోడు నియోజకవర్గం పూర్తిగా వెనుకబడిన నియోజకవర్గం అని మండలానికి ఇంటర్ కళశాల ఉంటే పేద విద్యార్థులు ఇక్కడే చదువుకునే అవకాశం ఉంటుందని వీలైనంత తొందరగా ఆయా మండల కేంద్రాలలో ప్రభుత్వ ఇంటర్ కళశాలల ను ఏర్పాటు చేయాలనీ కోరుతూ ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య గారికి రిప్రెజెంటేషన్ ఇచ్చారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

# మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంతో అవగాహన ఒప్పందం



**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం తో అవగాహన ఒప్పందంపై తెలం గాణ హెరిటేజ్ విభాగం తరపున డైరెక్టర్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాడి , మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం తరపున రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అలువాల రవి సంతకాలు చేసి పరస్పరం పత్రాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో డీడీ డా. పి. నాగరాజు, ఏడీ మల్లు నాయక్, సూపరింటెండెంట్ రాజు, అధ్యాపకులు డా. పనస రామకృష్ణ, డా. మహమ్మద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు. డిపార్ట్మెంట్ ఆఫ్ తెలంగాణ డైరెక్టర్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాడి మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం ద్వారా హిస్టరీ అండ్ టూరిజం విద్యార్థు లకు, హెరిటేజ్ పరిశోధనలు, విద్యా కార్యక్రమాలు, సెమినార్లు, టూరిస్ట్ గైడ్ ట్రైనింగ్ లు , శిక్షణా శిబిరాలు, అకడమిక్ సహకారం చారిత్రక స్థలాల పరిశోధన మరి యు పురావస్తు త్రవ్వకాలు మరింత బలోపేతం కానున్నాయని తెలిపారు. ఈ ఒప్పందం విద్యార్థులు మరియు పరిశోధకులకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ట్రస్మా ఆధ్వర్యంలో ఘనంగా ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ మీట్






**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** ట్రస్మా ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహించిన ట్రస్మా ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ మీట్ స్థానిక చర్లపల్లి లోని విపస్య హైస్కూల్ గ్రౌండ్ లో విజయ వంతంగా జరిగింది. ఈ సందర్భంగా ఈరోజు నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బీజేపీ నాయకులు బండారు ప్రసాద్, బీజేపీ జిల్లా అధ్యక్ష లు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా స్పోర్ట్స్ మీ ట్ కన్వీనర్ కొలనుపాక రవికుమార్, కో-కన్వీనర్ ముక్కా మల రామ్మోహన్ పాల్గొని విద్యార్థు లను ఉత్సాహపరిచారు. ఈ సంద ర్భంగా వక్తలు మాట్లాడుతూ ఇలాం టి క్రీడా కార్యక్రమాల వల్ల పాఠశాల లు, ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందని, విద్యార్థుల్లో మా నసిక ఉల్లాసం పెరుగుతుందని తెలిపారు. ఆటల ద్వారా చదువులో ఏకాగ్రత పెరిగి, పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించేందుకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. విద్యార్థుల సర్వాంగీణ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాలల మధ్య ఐక్యతను పెం పొందించడంతో పాటు, విద్యార్థు లలో సృజనాత్మకతను వెలికి తీయడానికి మరియు వారి నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ప్రైవేటు పాఠశాలలు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొనడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ ట్రస్మా పక్షన కృతజ్ఞతలు తెలియ జేశారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్న వితరణ



**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** జన వరి 3నుండి 11వ తేదీ వరకు జరు గుతున్న అంతర్జాతీయ హంగర్ సర్వీస్ వారోత్సవాల్లో భాగంగా నల్ల గొండ పట్టణం లోని 16 లయన్స్ క్లబ్స్, నల్లగొండ లయన్స్ ఫ్రీ మీల్స్ ఫౌండేషన్ (ట్రస్ట్) ద్వారా ఈ రోజు నల్లగొండ పట్టణం లోని క్లాక్ ట వర్ సెంటర్ లో నల్లగొండ పట్టణ ముని సిపల్ కార్మికులు, ఆటో డ్రైవర్లు, హమాలీ కార్మికులు, రోజు వారి కూలీలు వీధి అమ్మకం దారులు సు మారుగా 800 మందికి అన్న విత ర ణ చేశారు.ఈ కార్యక్రమంలో ము ఖ్య అతిథి గా డిస్ట్రిక్ట్ 320జు జిల్లా గవర్నర్ లయన్ మదన్ మోహన్ రేపాల, లయన్ లేడీ విజయ లక్ష్మి రేపాల ప్రారంభించారు. ప్రత్యేక ఆ హ్వానితులుగా మాజీ మున్సిపల్ చైర్ మ్యాన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి , తె లంగాణ జిల్లాల సర్వీస్ కోఆర్డినేట ర్ లయన్ మోహన్ రావు తీగల , జిల్లా రెండవ ఉప గవర్నర్ , జిల్లా హంగర్ సర్వీస్ కోఆర్డినేటర్ లయన్ దశరథ జెల్ల, డిస్ట్రిక్ట్ క్యాబినె ట్ సెక్రటరీ లయన్ రామకృష్ణ చిలు కూరి, డిస్ట్రిక్ట్ సర్వీస్ కోఆర్డినేటర్ లయన్ రవీందర్ రావు బాచుపల్లి గారు, డిస్ట్రిక్ట్ మహిళా సంక్షమ కోఆర్డినేటర్ లయన్ పద్మ ప్రసాద్ మామిడి గారు, జిల్లా క్లబ్స్ ఎగ్జి క్యూటివ్ కోఆర్డినేటర్ లయన్ మురళీధర్ రెడ్డి తుమ్మలూరి, జిల్లా జాయింట్ ట్రెజరర్ లయన్ సంజీవ రెడ్డి తేలుకుంట్ల, డిస్ట్రిక్ట్ ప్రకృతి వ్య వసాయ కోఆర్డినేటర్ లయన్ అంజి రెడ్డి ఏడుళ్ల మిరియాల యాదగిరి, కోడె సతీష్ కుమార్, పుట్ట వెంకన్న, ఎర్ర మాదా అశోక్, జిల్లా జోన్ చైర్ పర్సన్ లు, రీజియన్ చైర్ పర్సన్ లు, జిల్లా క్యాబినెట్ మెంబర్లు, ల యన్స్ క్లబ్స్ అధ్యక్ష కార్యదర్శి కోశా ధికారులు, నల్లగొండ పట్టణం లోని లయన్ సభ్యులు పాల్గొని చక్కటి సేవలు అందించారు.

# నల్లగొండ టౌన్ హాల్‌లో ప్రజాధనం దుర్వినియోగంపై బీజేపీ పరిశీలన



**ప్రజా దీవెన నల్లగొండ టౌన్:** నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని టౌన్ హాల్ ప్రాంగణంలో చిరు వ్యా పారుల కోసం తయారు చేయించిన డబ్బాలు (కియోస్కలు), పబ్లిక్ టా యిలెట్స్‌కు సంబంధించిన మరు గుదొడ్ల కంటైనర్లు నిరుపయోగంగా ఉండడాన్ని భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో సందర్శిం చి పరిశీలించారు. సుమారు ఒక్కో డబ్బా విలువ రూ.2,70,000 కా గా, మొత్తం 28 డబ్బాలు మరియు మరుగుదొడ్ల కంటైనర్లు టౌన్ హాల్ లో వాడుక లేకుండా ఉన్నాయి. వీ టి మొత్తం విలువ కోటి రూపాయ లకు మించి ఉందని నాయకులు ఆరోపిస్తున్నారు. నల్లగొండలో ని కొందరు నాయకుల స్వార్థ రాజకీ యాల కారణంగా ప్రజాధనం ఇలా దుర్వినియోగం అవుతోందని బీజేపీ తీవ్రంగా విమర్శలు చేసింది. వీధి వ్యాపారులు, పేద వర్గాలకు ఎంతో ఉపయోగపడే ఈ డబ్బాలను వినియోగంలోకి తీసుకురాకుండా నిరుపయోగంగా ఉంచడం అన్యా యమని పేర్కొంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, రోడ్డు వెంబడి చిరు వ్యాపారం చేసుకునే అర్హులైన పేద ప్రజలకు ఈ డబ్బాలను వెంటనే పంపిణీ చేయాలని భారతీ య జనతా పార్టీ డిమాండ్ చేసింది.ర్యక్రమంలో బీజేపీ నల్గొండ జిల్లా అధ్యక్షులు డా. నాగం వర్షిత్ రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు వీరెల్లి చంద్రశేఖర్, మాధగోని శ్రీనివాస్ గౌడ్, బండారు ప్రసాద్, కన్మంత శ్రీదే వి రెడ్డి, జిల్లా నాయకులు, కార్యక ర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విపస్య స్కూల్లో ఘనంగా సంక్రాంతి వేడుకలు





**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** నల్లగొండ చర్లపల్లి లోని విపస్య స్కూల్లో శుక్రవారం సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు, చిన్నారులకు భోగి పండ్లు పోసీ, భోగి మంటలు వేసి పతంగులను ఎగురవేశారు. ఈ సందర్భంగా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల చైర్మన్ బండారు ప్రసాద్, డైరెక్టర్లు ఎదుపాటి అంజమ్మ, ఓరుగంటి భాగ్యలక్ష్మి, ప్రిన్సిపల్ శ్రీకాంత్ లు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో సిబ్బంది గోపి, రమా, ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు పాల్గొన్నా రు.

# ‘మదర్ డెయిరీ’ని గట్టెక్కించేందుకు కృషి చేస్తా

## మదర్ డెయిరీ చైర్మన్ మందడి ప్రభాకర్ రెడ్డి



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: అప్పుల ఊబిలో కూరుకుపోయిన మదర్ డెయిరీ సంస్థను గట్టెక్కించేందుకు శాయశక్తులా కృషి చేస్తానని మదర్ డెయిరీ చైర్మన్ మందడి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మినరసింహస్వామిని మదర్ డెయిరీ డైరెక్టర్లతో కలిసి శుక్రవారం ఆయన దర్శించుకున్నారు. అనంతరం యాదగిరిగుట్టలోని బీర్ల నిలయంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉమ్మడి నల్గొండ, రంగారెడ్డి జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సలహాలు, సూచనలు తీసుకుని మదర్ డెయిరీకి పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేస్తానని చెప్పారు. సరైన సమయానికి పాల బిల్లులు చెల్లించకున్నా మదర్ డెయిరీకి పాలు పోస్తూ సంస్థకు అండగా నిలుస్తున్న నల్గొండ, రంగారెడ్డి జిల్లాల పాడి రైతులకు పాదాభివందనం చేస్తున్నానని పేర్కొన్నారు. ఆపద సమయంలో సంస్థకు పిల్లర్లుగా నిలిస్తున్న పాడి రైతులకు సకాలంలో బిల్లులు చెల్లిస్తూ అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. గత పాలకుల అసమ-ర్థత కారణంగా మదర్ డెయిరీ సంస్థ గత కొన్నేండ్లుగా నష్టాల్లోకి చవిచూస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మదర్ డెయిరీ డైరెక్టర్లు, పాల సంఘం చైర్మన్లను ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ సంస్థకు లాభాలు వచ్చేలా, అదేవిధంగా పాడి రైతులకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తూ కష్టాలను తొలగిస్తానని స్పష్టం చేశారు. మదర్ డెయిరీ చైర్మన్ గా ఎన్నికయ్యాల తొలిసారిగా యాదగిరిగుట్ట లక్ష్మనరసింహస్వామిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. తనను చైర్మన్ గా ఎన్నుకున్న సంస్థ డైరెక్టర్లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మదర్ డెయిరీ డైరెక్టర్లు కల్లేపల్లి శ్రీశైలం, రాంరెడ్డి, పాండు, నరసింహారెడ్డి, జంగయ్య, నరేందర్ రెడ్డి, ఉప్పల్ రెడ్డి, నర్సింహులు తదితరులు ఉన్నారు.

# యాదగిరిగుట్టలో బీఆర్ఎస్, బీజేపీ రాస్తారోకో

## మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలంటూ ఆందోళన



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. శుక్రవారం యాదగిరిగుట్టలోని ప్రధాన రహదారిపై బీఆర్ఎస్, బీజేపీ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ అధ్యక్షుడు పాపట్ల నరహరి, బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్, బీజేపీ నాయకులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్, బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో గుంతలమయమైన ఎస్సీ కాలనీ రోడ్డు కారణంగానే.. ఎస్సీ కాలనీ వాసులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా యాదగిరిగుట్ట నుండి వంగపల్లి చెరువులోకి వరద నీరు వెళ్లేలా ఎస్సీ కాలనీ రోడ్డు పక్కనుండి ఏర్పాటు చేస్తున్న కాల్వ పనులు అసంపూర్తిగా మధ్యలోనే నిలిచిపోవడం వల్ల.. ఆ కాల్వలో పడి ఇప్పటికే చాలామంది స్థానిక ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారని మండిపడ్డారు. అబశ్రీశ్రీఆరు నెలల క్రితం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య స్వయంగా కాల్వ పనులను పరిశీలించి.. రెండు నెలల్లో పనులు ఫినిష్ చేసి ఎస్సీ కాలనీ ప్రజల ఇబ్బందులను పారద్రోలుతామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఎమ్మెల్యే హామీ ఇచ్చి ఆరు నెలలు గడుస్తున్నా కాల్వ పనులు, రోడ్డు మరమ్మత్తు పనులు షురూ కాలేదని, తద్వారా ఎస్సీ కాలనీ వాసులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. శుక్రవారం యాదగిరిగుట్ట ఆలయ ఉద్యోగి ఉదయం 5 గంటలకు స్కూటీపై డ్యూటీకి వెళ్తూ అసంపూర్ణంగా ఉన్న కాల్వలో పడడంతో తీవ్ర గాయాలై ఆస్పత్రి పాలయ్యారని తెలిపారు. ఎమ్మెల్యే అయిలయ్యకు అక్రమంగా ఆస్తులు పెంచుకోవాలనే ధ్యాసే తప్ప ప్రజల సమస్యలు పరిష్కరించాలనే సోయే లేకుండా పోయిందని మండిపడ్డారు. మున్సిపాలిటీలో పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేకపోతే త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలే గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. కాగా రాస్తారోకో కారణంగా రోడ్డుపై భారీగా వాహనాలు నిలిచిపోవడంతో.. పోలీసులు వచ్చి ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్, బీజేపీ నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో బాహుపేట సర్పంచ్ కవిడే మహేందర్, మండల నాయకుడు కోల వెంకటేష్ గౌడ్, పలువురు బీఆర్ఎస్, బీజేపీ నాయకులు తదితరులు ఉన్నారు.

# చైనా మంజా తగిలి బాలుడికి తీవ్ర గాయాలు

**జగిత్యాల,జనవరి9 :** చైనా మాంజా తగిలి బాలుడికి తీవ్ర గాయాలైన ఘటన మెట్‌పల్లిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని దుబ్బవాడలో శ్రీహస్ గురువారం సాయంత్రం ఇంటిముందు ఆడుకుంటున్నాడు. ఇంతలో చైనా మాంజా వచ్చి మెడకు చుట్టుకోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు వెంటనే మెట్‌పల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెడ భాగంలో తీవ్రంగా కోసుకుపోవడంతో ప్రాథమిక చికిత్స అనంతరం బాలుడిని నిజామాబాద్‌కు తరలించారు. అక్కడ బాలుడు చికిత్స పొందుతున్నాడు. మెడ చుట్టు సుమారు 20 కుట్లు వేసినట్లు సమాచారం.




# కెంద్రా లస్ట్‌తో విరాట్ కోహ్లీ..?

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అతనికి భారత్‌లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. శత్రు దేశం పాకిస్థాన్‌లోనూ కోహ్లీ అంటే పడి చచ్చే అభిమాన గణం ఉంది. దాంతో కోహ్లీ తరుచూ వార్తల్లో నిలుస్తూ ఉంటాడు. అయితే తాజాగా కెంద్రా లస్ట్ అనే అమెరికా శృంగార తార.. సోషల్ మీడియా వేదికగా విరాట్ కోహ్లీతో ఉన్న ఫోటోను పంచుకోవడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. అనుకోకుండా టీమిండియా స్టార్ విరాట్ కోహ్లీని యూకేలో కలిసానని కెంద్రా లస్ట్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఓ ఫోటోను పంచుకుంది. ఈ పోస్ట్‌కు కెంద్రా లస్ట్.. 'అనుకోకుండా జరిగే సమావేశాలు ఎప్పుడూ అత్యుత్తమంగా ఉంటాయి. ఎంత గొప్ప స్ఫూర్తి, నిజంగా ఎంత ఎదిగినా ఒదిగి ఉండే వ్యక్తి'అనే క్యాప్షన్ ఇచ్చింది. ఈ ఫొటో క్షణాల్లో వైరల్ కాగా.. ఇది ఫేక్ అంటూ అభిమానులు తేల్చేసారు. ఏఐ జనరెటేడ్ ఫొటో అని కామెంట్ చేస్తున్నారు. విరాట్ కోహ్లీ కుటుంబం లండన్‌లో స్థిర నివాసం ఏర్పరుచుకున్నప్పటికీ.. గత నెలరోజులుగా భారత్‌లోనే ఉన్నాడు. దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీ ఆడేందుకు భారత్‌కు వచ్చిన కోహ్లీ.. అప్పటి నుంచి ఇక్కడే ఉంటూ న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్ కోసం సిద్దమవుతున్నాడు. అలాంటిది కోహ్లీని యూకేలో కెంద్రా లస్ట్ ఎలా కలిసిందని ఫ్యాన్స్ ప్రశ్నిస్తున్నారు. ఈ మధ్య కెంద్రా లస్ట్ తరుచూ ఏఐ జనరేటేడ్ ఫొటోలను పంచుకుంటుంది. ఇటీవల భారత బాలీవుడ్ సూపర్ స్టార్స్ సల్మాన్ ఖాన్, షారూఖ్ ఖాన్‌ను కలిసినట్లు ఏఐ జనరేటెడ్ ఫొటోలను సోషల్ మీడియా వేదికగా పంచుకొని వార్తల్లో నిలిచింది. అంతర్జాతీయ టీ20లతో పాటు టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన విరాట్ కోహ్లీ కేవలం వన్డే ఫార్మాట్ మాత్రమే ఆడుతున్నాడు. వన్డే ప్రపంచకప్ 2027 ఆడటమే లక్ష్యంగా పెట్టుకున్న విరాట్ కోహ్లీ.. తనకు అచ్చొచ్చిన ఫార్మాట్‌లో దుమ్మురేపుతున్నాడు. ఆదివారం వడోదర వేదికగా జరిగే తొలి వన్డేతో మైదానంలోకి అడుగుపెట్టనున్నాడు. విజయ్ హజారే ట్రోఫీలో ఢిల్లీ తరపున రెండు మ్యాచ్‌లు ఆడిన కోహ్లీ సెంచరీ, హాఫ్ సెంచరీ( 131, 77)తో రాణించాడు. సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌లో వరుసగా రెండు సెంచరీలు బాది 302 పరుగులతో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు.



# ఎప్పటికీ రోహితే నా కెప్టెన్!

## ఐసీసీ ఛైర్మన్ జై షా

టీమ్ఇండియా సీనియర్ బ్యాటర్ రోహిత్ శర్మను ఐసీసీ ఛైర్మన్ జై షా 'కెప్టెన్ణ అని సంబోధించాడు. దీనికి అక్కడున్న రోహిత్ శర్మ కూడా నవ్వులు చిందించాడు. రీసెంట్?గా రిలయన్స్ ఇండస్ట్రీస్ నిర్వహించిన ఈవెంట్?లో టీమ్ఇండియా క్రికెటర్లు రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, హర్మన్ ప్రీత్ కౌర్‌తోపాటు జై షా కూడా పాల్గొన్నాడు. ఈ ఈవెంట్‌లో మాట్లాడిన జై షా హిట్‌మ్యాన్‌ను కెప్టెన్ అంటూ పిలిచాడు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. 'మన కెప్టెన్ ఇక్కడే కూర్చొని ఉన్నాడు. అతడు టీమ్ఇండియాకు అతడు రెండు ఐసీసీ ట్రోఫీలు అందించాడు. అందుకే నేను రోహిత్‌ను కేవలం కెప్టెన్ అనే పిలుస్తా. 2023 వరల్డ్‌కప్ టోర్నీలో భారత్ వరుసగా పది మ్యాచ్‌ల్లో నెగ్గింది. కానీ, ఆ టోర్నీలో ట్రోఫీ నెగ్గలేకపోయినా, మన జట్టు అభిమానుల హృదయాలు గెలుచుకుంది. తర్వాత నేను 2024 ఫిబ్రవరిలో రాజ్‌కోట్ వేదికగా ఓ విషయం చెప్పాను. వచ్చే ప్రపంచకప్‌లో ట్రోఫీతోపాటు అభిమానుల హృదయాలను కూడా గెలుచుకోబోతున్నాం' అని ఆ ఈవెంట్‌లో జై షా అన్నారు.ఇక ఇదే ఈవెంట్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేష్ అంబానీ సతీమణి నీతా అంబానీ సైతం 2024 టీ20 వరల్డ్‌కప్ గురించి ప్రస్తావించారు. ఈ క్రమంలోనే రోహిత్ శర్మపై ప్రశంసలు కురిపించారు. రోహిత్ శర్మ జర్నీ గురించి చెబుతూ అతడు యువతకు స్ఫూర్తి అని అన్నారు. 'రోహిత్ చిన్నప్పుడు తన గ్రాండ్ పేరెంట్స్ వద్ద ఉండేవాడు. క్రికెట్ ప్రాక్టీస్ కోసం కిట్‌తో బొరివాలి నుంచి చర్చ్‌గేట్‌దాకా లోకల్ ట్రైన్‌లో ప్రయాణించేవాడు. అలా ఒక్కో మెట్టు ఎక్కుతూ టీమ్ఇండియా కెప్టెన్ దాకా ఎదిగిన తీరు అద్భుతం. అలా రోహిత్ భారత క్రికెట్‌లో అత్యుత్తమ ఆటగాళ్లో ఒకడిగా నిలిచాడు. అతడి జర్నీ ప్రపంచానికే స్ఫూర్తి. అతడో ఐకానిక్ణ అని నీతా అంబానీ అన్నారు.కాగా, రోహిత్ శర్మ 2021లో టీమ్ఇండియా ఫుల్‌టైమ్ కెప్టెన్‌గా బాధ్యతలు అందుకున్నాడు. 2022 టీ20 వరల్డ్‌కప్‌లో సెమీస్‌లో భారత్ ఓడింది. కానీ ఆ తర్వాత వరుసగా ఆడిన మూడు ఐసీసీ టోర్నీల్లో భారత్‌ను ఫైనల్‌కు తీసుకెళ్లాడు రోహిత్. అతడి కెప్టెన్సీలోనే టీమ్ఇండియా ఏడాది కాలంలో రెండుసార్లు ఐసీసీ టోర్నమెంట్ ఛాంపియన్‌గా నిలిచింది.అలా భారత్ క్రికెట్ జట్టు దాదాపు 17ఏళ్ల తర్వాత 2024లో టీ20 వరల్డ్‌కప్, అలాగే 8ఏళ్ల తర్వాత ఛాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలిచింది రోహిత్ కెప్టెన్సీలోనే. దీంతో భారత్‌కు ఒకటి కంటే ఎక్కువ ఐసీసీ ట్రోఫీలు అందించిన రెండో కెప్టెన్‌గా ధోనీ తర్వాతి స్థానంలో నిలిచాడు. అలా కెప్టెన్‌గా కొంతకాలమే జట్టును నడిపించినప్పటికీ రోహిత్ తనదైన ముద్ర వేశాడు.రోహిత్ సారథ్యంలో 56 వన్డేల్లో భారత్ ఏకంగా 42 విజయాలు సొంతం చేసుకుంది. మరో 12 మ్యాచ్‌ల్లో ఓడింది. ఒక మ్యాచ్ టై కాగా, ఇంకో వన్డేలో ఫలితం తేలలేదు. ఇక టీ20లల్లోనూ రోహిత్ కెప్టెన్సీ రికార్డు ఘనంగానే ఉంది. 62 మ్యాచ్?ల్లో 49 టీ20ల్లో టీమ్ఇండియా విజయం సాధించింది. టీ20 ఫార్మాట్లో అతడి విన్నింగ్ పర్సంటేజ్ 79.03గా ఉంది.కాగా, 2024 వరల్డ్?కప్ ఫైనల్ అనంతరం రోహిత్ టీ20లకు గుడ్‌బై చెప్పేశా. ఇక గతేడాది మే నెలలో సుదీర్ఘ ఫార్మాట్ టెస్టులకు కూడా రిటైర్మెంట్ పలికాడు. ప్రస్తుతం అతడు వన్డేల్లోనే ఆడుతున్నాడు. అయితే గతేడాది ఆస్ట్రేలియా సిరీస్‌కు ముందు రోహిత్‌ను బీసీసీఐ కెప్టెన్ బాధ్యతల నుంచి తప్పించింది. యంగ్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్‌ను మేనేజ్‌మెంట్ వన్డే, టెస్టు ఫార్మాట్‌కు కెప్టెన్‌గా నియమించింది. ఇక టీ20లకు సూర్యకుమార్ యాదవ్ సారథిగా వ్యవహరిస్తున్నాడు.

# ఇప్పుడు ప్రపంచ క్రికెట్ దృష్టి వైభవ్ సూర్యవంశీ వైపు




టీమిండియా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఇప్పుడు ప్రపంచ క్రికెట్ దృష్టిని తనవైపు తిప్పుకున్నాడు. జింబాబ్వే వేదికగా జరగనున్న అండర్-19 వరల్డ్ కప్ 2026 కోసం భారత జట్టు ఇప్పటికే అక్కడికి చేరుకుంది. జనవరి 15న అమెరికాతో జరిగే మ్యాచ్‌తో భారత్ తన వేటను ప్రారంభించనుంది. అయితే ఈ టోర్నీలో వైభవ్ ఒక భారీ లక్ష్యాన్ని తన కళ్లముందు ఉంచుకున్నాడు. అదే మిషన్ 607. ఈ సంఖ్య వెనుక ఉన్న అసలు రహస్యం ఏంటో తెలిస్తే మీరు షాక్ అవుతారు.అండర్-19 వరల్డ్ కప్ చరిత్రలో ఇప్పటివరకు అత్యధిక పరుగులు చేసిన రికార్డు ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ ఆయిన్ మోర్గాన్ పేరిట ఉంది. మోర్గాన్ 2004 మరియు 2006లో ఐర్లాండ్ తరపున ఆడి మొత్తం 606 పరుగులు చేశాడు. అయితే వైభవ్ సూర్యవంశీ ఇప్పుడు ఆ రికార్డును అధిగమించి 607 పరుగులు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. మోర్గాన్ ఈ ఘనతను రెండు వరల్డ్ కప్ లలో సాధించగా, వైభవ్ మాత్రం తన అద్భుత ఫామ్‌తో ఈ ఒక్క టోర్నీలోనే ఆ మైలురాయిని చేరుకోవాలని చూస్తున్నాడు. ఇది వినడానికి కష్టంగా అనిపించినా, వైభవ్ బాదుడు చూస్తుంటే అది అసాధ్యమేమీ కాదనిపిస్తోంది.ఇటీవల జరిగిన సౌతాఫ్రికా పర్యటనలో వైభవ్ సూర్యవంశీ చెలరేగిపోయాడు. ఫోర్లు, సిక్సర్ల వర్షం కురిపిస్తూ టీమిండియాకు 3-0తో వన్డే సిరీస్‌ను అందించాడు. బౌలర్ ఎవరైనా సరే ఏమాత్రం కనికరం లేకుండా స్టేడియం బయటకు పంపడమే వైభవ్ స్టైల్. అదే ఊపును ఇప్పుడు వరల్డ్ కప్ లో కూడా కొనసాగించాలని కోరుకుంటున్నాడు. ముఖ్యంగా ఓపెనర్ గా వైభవ్ ఇచ్చే మెరుపు ఆరంభాలు భారత్ కు కొండంత బలాన్ని ఇస్తున్నాయి.వరల్డ్ కప్ మెయిన్ మ్యాచుల కంటే ముందు వైభవ్ రెండు వార్మప్ మ్యాచుల్లో తన సత్తా చాటనున్నాడు. జనవరి 10న స్కాట్లాండ్‌తో, ఆ తర్వాత ఇంగ్లండ్‌తో భారత్ తలపడనుంది. ఇక అసలైన టోర్నీలో జనవరి 15న అమెరికాతో, 17న బంగ్లాదేశ్‌తో టీమిండియా తలపడుతుంది. మూడో లీగ్ మ్యాచ్ జనవరి 24న జరుగుతుంది. ఫిబ్రవరి 3, 4 తేదీల్లో సెమీ ఫైనల్స్, ఫిబ్రవరి 6న గ్రాండ్ ఫైనల్ జరగనుంది. వైభవ్ గనుక ఫైనల్ వరకు తన ఫామ్‌ను కొనసాగిస్తే మిషన్ 607 సాధించడం నల్లేరు మీద నడకే. అతి చిన్న వయసులోనే ఎంతో పరిణతితో ఆడుతున్న వైభవ్ సూర్యవంశీ, భారత క్రికెట్ భవిష్యత్తు ఆశాకిరణంగా కనిపిస్తున్నాడు. మరి ఆయిన్ మోర్గాన్ 20 ఏళ్ల నాటి రికార్డును వైభవ్ తుడిచిపెట్టగలడా? లేదా అనేది చూడాలి. క్రికెట్ అభిమానులంతా ఈ యువ కెరటం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# సెమీఫైనల్లో పీవీ సింధు



గాయం నుంచి కోలుకొని కొత్త సీజన్‌లో తొలి టోర్నీ బరిలోకి దిగిన భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు దుమ్మురేపుతోంది. మలేసియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్ 1000 టోర్నీలో సింధు సెమీఫైనల్ చేరింది. శుక్రవారం జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ మధ్యఅబశ్రీశ్రీలోనే జపాన్ ప్లేయర్ అకానే యమగుచి గాయంతో తప్పుకోవడంతో సింధు సెమీస్‌కు దూసుకెళ్లింది. యమగుచి ఆట నుంచి తప్పుకోవడానికి ముందు సింధు 21-11తో తొలి గేమ్‌ను గెలుచుకుంది. ఈ విజయంతో ప్రపంచ మూడో ర్యాంకర్ యమగుచితో ముఖాముఖి పోరును 15-12తో 18వ ర్యాంకర్ సింధు మెరుగుపర్చుకుంది. శనివారం జరిగే సెమీఫైనల్లో చైనా షట్లర్, రెండో సీడ్ వాంగ్ జియితో సింధు తలపడనుంది. ఈ టోర్నీ తొలి రౌండ్‌లో సింధు 21-14, 22-20తో సుంగ్ షువో యున్(చైనీస్ తైపీ)పై విజయం సాధించింది. ప్రిక్వార్టర్స్‌లో సింధు 21-8, 21-13తో ప్రపంచ 9వ ర్యాంకర్ టొమోకా మియజకి(జపాన్)ను ఓడించింది. కేవలం 33 నిమిషాల్లోనే ఈ మ్యాచ్‌ను సింధు ముగించడం విశేషం. క్వార్టర్ ఫైనల్లో యమగుచి గాయం సింధుకు కలిసొచ్చింది.పురుషుల డబుల్స్‌లో భారత ద్వయం సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి పోరాటం క్వార్టర్స్‌లో ముగిసింది. శుక్రవారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి 10-21, 21-23 తేడాతో ఎమ్ఎస్ ఫిక్రి-ఎఫ్ అల్‌ఫియాన్ జోడి చేతిలో ఓటమిపాలైంది.

# రియాన్ పరాగ్‌కు ఛాన్స్ లభించేనా?





టీమిండియా యువ సంచలనం తిలక్ వర్మ గాయం కారణంగా న్యూజిలాండ్‌తో జరగబోయే మొదటి మూడు టీ20లకు దూరమయ్యాడు. విజయ్ హజారే ట్రోఫీ ఆడుతున్న సమయంలో అతనికి తీవ్రమైన కడుపునొప్పి రావడంతో రాజ్‌కోట్‌లో అత్యవసరంగా సర్జరీ చేశారు. ప్రస్తుతం అతను కోలుకుంటున్నప్పటికీ, మైదానంలోకి రావడానికి కనీసం రెండు వారాల సమయం పడుతుంది. ఈ నేపథ్యంలో తిలక్ వర్మ స్థానంలో ఎవరిని తీసుకోవాలనే చర్చ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. దీనిపై మాజీ క్రికెటర్, ప్రముఖ కామెంటర్ ఆకాష్ చోప్రా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీసీసీఐ అధికారిక సమాచారం ప్రకారం.. బుధవారం జనవరి 7న తిలక్ వర్మకు పొత్తికడుపులో వచ్చిన సమస్య కారణంగా సర్జరీ జరిగింది. గురువారం ఉదయం అతను హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయ్యాడు. ప్రస్తుతం విశ్రాంతి కోసం హైదరాబాద్ వస్తున్న తిలక్, గాయం పూర్తిగా మానిన తర్వాతే మళ్ళీ ట్రైనింగ్ మొదలుపెడతాడు. దీనివల్ల న్యూజిలాండ్‌తో జరిగే మొదటి మూడు టీ20లకు అతను అందుబాటులో ఉండడు. మిగిలిన రెండు మ్యాచ్‌లలో ఆడతాడా లేదా అనేది అతని రికవరీని బట్టి బోర్డు నిర్ణయిస్తుంది. తిలక్ వర్మ స్థానంలో శుభ్‌మన్ గిల్ లేదా యశస్వి జైస్వాల్‌ను తీసుకోవాలని చాలా మంది అంటున్నప్పటికీ, ఆకాష్ చోప్రా మాత్రం దీనిని వ్యతిరేకిస్తున్నారు. దానికి ఆయన ఒక లాజిక్ చెప్పారు. "మీకు కావాల్సింది ఓపెనర్ కాదు, ఎందుకంటే తిలక్ వర్మ 3 లేదా 4వ స్థానంలో బ్యాటింగ్ చేస్తాడు. కాబట్టి మిడిల్ ఆర్డర్‌లో ఆడే ప్లేయర్ కావాలి. గిల్, జైస్వాల్ ఇద్దరూ ఓపెనర్లు, కాబట్టి వారిని రిప్లేస్‌మెంట్ గా చూడలేం" అని ఆకాష్ వివరించారు. తిలక్ వర్మ స్థానంలో ఆకాష్ చోప్రా ముగ్గురి పేర్లను సూచించారు. అందులో మొదటిది శ్రేయస్ అయ్యర్ (సర్పంచ్ సాబ్). ప్రస్తుతం విజయ్ హజారే ట్రోఫీలో అయ్యర్ మంచి ఫామ్‌లో ఉన్నాడని, అతనికి అంతర్జాతీయ అనుభవం కూడా తోడవుతుందని ఆకాష్ అభిప్రాయపడ్డారు. ఒకవేళ అయ్యర్ కాకపోతే రెండో ఆప్షన్ గా రియాన్ పరాగ్ పేరు చెప్పారు. పరాగ్ బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లో కూడా ఉపయోగపడతాడు. ఇక మూడో ఆప్షన్ గా ఫినిషర్ రోల్ కోసం జితేష్ శర్మ పేరును ఆయన ప్రస్తావించారు. న్యూజిలాండ్ లాంటి బలమైన జట్టుపై పోరాడాలంటే మిడిల్ ఆర్డర్ బలంగా ఉండాలి. తిలక్ వర్మ దూరం అవ్వడం టీమ్ ఇండియాకు లోటే అయినప్పటికీ, శ్రేయస్ అయ్యర్ లాంటి సీనియర్ ప్లేయర్ జట్టులోకి వస్తే అది అదనపు బలం అవుతుంది. సెలెక్టర్లు ఆకాష్ చోప్రా సూచనలను పాటిస్తారా లేదా అనేది చూడాలి. తిలక్ వర్మ త్వరగా కోలుకోవాలని కోరుకుందాం.

# రుతురాజ్ గైక్వాడ్ విధ్వంసకర శతకం




న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌కు ఎంపికవ్వని రుతురాజ్ గైక్వాడ్.. తన బ్యాట్‌తోనే సెలెక్టర్లకు సమాధానమిచ్చాడు. విధ్వంసకర శతకంతో చెలరేగి వరల్డ్ రికార్డ్ నమోదు చేశాడు. 'నీ అవ్వ నన్నే తప్పిస్తారా?' అని బౌలర్లను శతక్కొట్టాడు. విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా గురువారం గోవాతో జరిగిన మ్యాచ్‌లో రుతురాజ్ గైక్వాడ్ విధ్వంసకర సెంచరీతో అరాచకం సృష్టించాడు. తద్వారా లిస్ట్-ఏ క్రికెట్ చరిత్రలోనే అత్యంత వేగంగా 20 శతకాలు నమోదు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో అతను విరాట్ కోహ్లీ, బాబర్ ఆజామ్ ఆల్‌టైమ్ రికార్డ్‌లను బద్దలుకొట్టాడు.శ్రేయస్ అయ్యర్, శుభ్‌మన్ గిల్ గాయాల నేపథ్యంలో సుదీర్ఘ విరామం తర్వాత టీమిండియా పిలుపును అందుకున్న రుతురాజ్ గైక్వాడ్.. సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌లో నాలుగో స్థానంలో బరిలోకి దిగాడు. తొలి వన్డేలో విఫలమైనా..రెండో వన్డేలో సెంచరీతో చెలరేగాడు. మూడో వన్డేలో అతనికి బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. అయితే గిల్, అయ్యర్ అందుబాటులోకి రావడంతో న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్ నుంచి రుతురాజ్ ఉద్వాసనకు గురయ్యాడు.ఈ నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. రాబిన్ ఊతప్ప అయితే.. భారత సెలెక్టర్లపై సంచలన వ్యాఖ్యలు చేశాడు. ముంబై, ఢిల్లీ, పంజాబ్ ఆటగాళ్లకే భారత జట్టులో సుస్థిరం స్థానం ఉంటుందని, రుతురాజ్‌కు అన్యాం జరిగిందని మండిపడ్డాడు.రుతురాజ్ గైక్వాడ్ మాత్రం సెలెక్టర్ల నిర్ణయంపై స్పందించలేదు. మౌనంగా తన బ్యాట్‌తోనే వారికి దిమ్మతిరిగే బదులిచ్చాడు. గోవాతో మ్యాచ్‌లో 2 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న మహారాష్ట్రను రుతురాజ్ సెంచరీతో ఆదుకున్నాడు. 131 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్సర్లతో 134 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. దాంతో మహారాష్ట్ర 249 పరుగుల గౌరవప్రదమైన స్కోర్ చేసి 3 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇది రుతురాజ్ గైక్వాడ్‌కు 20వ లిస్ట్-ఏ సెంచరీ.అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించిన బ్యాటర్‌గా రుతురాజ్ నిలిచాడు. 95 ఇన్నింగ్స్‌ల్లోనే అతను ఈ ఫీట్ అందుకున్నాడు. ఈ క్రమంలో కోహ్లీ, బాబర్ ఆజామ్ రికార్డులను బద్దలు కొట్టాడు. 131 లిస్ట్-ఏ ఇన్నింగ్స్‌ల్లో బాబర్ ఆజామ్ 20 శతకాలు నమోదు చేయగా.. కోహ్లీ 143 ఇన్నింగ్స్‌ల్లో 20 సెంచరీలు అందుకున్నాడు.లిస్ట్-ఏ క్రికెట్‌లో కనీసం 50 ఇన్నింగ్స్‌లు ఆడిన ఆటగాళ్లలో అత్యధిక సగటు కలిగిన బ్యాటర్‌గా రుతురాజ్ గైక్వాడ్ నిలిచాడు. అతని సగటు 58.83 కాగా.. ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మైఖేల్ బెవాన్ 57.86 సగటుతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. దేశవాళీ క్రికెట్‌తో పాటు అంతర్జాతీయ క్రికెట్‌లోనూ తన సత్తా నిరూపించుకున్నా రుతురాజ్ గైక్వాడ్‌కు అవకాశాలు ఇవ్వకపోవడంపై మాజీ క్రికెటర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు రుతురాజ్ గైక్వాడ్‌ను ఎంపిక చేయాల్సిందని రవిచంద్రన్ అశ్విన్ అభిప్రాయపడ్డాడు. మిడిలార్డర్‌లో అతను స్పిన్ బౌలింగ్‌ను సమర్థవంతంగా ఆడుతాడని, అతన్ని జట్టులో కొనసాగించాల్సిందని అభిప్రాయపడ్డాడు.

# ఫర్వాలేదనిపించుకున్న రాజా సాబ్



బాహుబలి తర్వాత లార్జర్ దేన్ లైఫ్ తరహా సినిమాలతోనే ప్రయాణం చేస్తున్నారు ప్రభాస్. ఫ్యాన్స్ ఆయనను వింటేజ్ డార్లింగ్ లుక్ లో చూసి చాలా కాలమైయింది. ఆ లోటుని భర్తీ చేసే సినిమా 'రాజాసాబ్' అని స్వయంగా డైరెక్టర్ మారుతి చెప్పడం, కెరీర్ లో తొలిసారి ప్రభాస్ ఒక హారర్ ఫాంటసీ స్జబెక్ట్ ని ఎంచుకోవడం, ప్రచార చిత్రాలు ఆసక్తిని రేపడం, సంక్రాంతి రేసులో తొలి సినిమాగా రావడంతో మంచి హైప్, అంచనాలు ఏర్పడాయి. రాజు అలియాస్ రాజాసాబ్ (ప్రభాస్)కు అమ్మానాన్న అన్నీ నాయనమ్మ గంగాదేవి(జరీనా వహాబ్)నే. గంగాదేవికి అల్జీమర్స్. ప్రతి విషయాన్ని మర్చిపోతుంటుంది. కాకపోతే ఎప్పుడో తనని విడిచిపెట్టి వెళ్ళిపోయిన భర్త కనకరాజు (సంజయ్‌దత్)ని మాత్రం గుర్తుపెట్టుకుంటుంది. తాత కనకారాజు కోసం వెదుకుతున్న రాజుకు కొన్ని సంచలన నిజాలు తెలుస్తాయి. నర్సాపూర్ అడవిలోని ఓ రాజమహల్ వున్నాడనే సంగతి తెలుసుకుంటాడు. ఆ రాజమహల్ అడుగుపెట్టిన రాజుకి ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి ? కనకరాజు గురించి ఎలాంటి నిజాలు తెలుసుకున్నాడు? అసలు గంగాదేవి గతం ఏమిటి? కనకరాజు గంగాదేవిని ఎందుకు వదిలివెళ్ళిపోయాడు? తన లక్ష్యం ఏమిటి? నాయనమ్మ కోసం రాజు ఎలాంటి పోరాటం చేశాడనేది మిగతా కథ. నాయనమ్మకి జరిగిన అన్యాయానికి ప్రతీకారం తీర్చుకున్న మనవడి కథ ఇది. ఒక హారర్ ఫాంటసీ సరిపడే ముడిసరకు ఈ కథలో పుష్కలంగా వుంది. హిప్నాటిజంతో పాటు తాంత్రిక విద్యలు తెలిసిన విలన్ ని తన మనోబలంతో హీరో ఎలా జయించాడనే పాయింట్ బలమైనదే. కాకపోతే ఇందులో సంఘర్షణ, సన్నివేశాలు, కథనం అల్లిన తీరు ఇంకా ప్రభావవంతంగా ఉండాల్సింది. సత్య పాత్ర రాజ్ మహాల్ ప్రవేశం, అక్కడ జరిగిరే సన్నివేశాలు థ్రిల్లింగ్ ఫీలింగ్ కలిగిస్తూ సినిమా కథ మొదలౌతుంది. ఈ సీక్వెన్స్ రాజాసాబ్ పై అంచనాలు పెంచుతుంది. రాజు పాత్రలో ప్రభాస్ ఎంట్రీ ఆ తర్వాత వచ్చే పాట వింటేజ్ డార్లింగ్ ని గుర్తు చేస్తుంది. తర్వాత తాతని వెదికే క్రమంలో వచ్చే సన్నివేశాలు సాదాసీదాగా సాగుతాయి. హీరోయిన్స్ ట్రాక్స్ సరిగ్గా వర్క్ అవుట్ కాలేదు. రాజు పాత్ర మహాల్ లోకి ఎంట్రీ ఇస్తేనే అసలు కథ మొదలౌతుంది. కాకపోతే ఆ ఘట్టానికి రావడానికి ఇంటర్వెల్ వరకూ ఎదురుచూసేలా చేశారు. దీంతో అప్పటివరకూ సాగదీసిన ఫీలింగ్ కలుగుతుంది. కనకరాజు పాత్రలో సంజయ్ దత్ చేసే హిప్నటిజం ఆడియన్స్ కి ఇంకా బలంగా రిజిస్టర్ చేయాల్సింది. బోమన్ ఇరానీ పాత్ర వచ్చే వరకూ చాలా విషయాలు కన్ఫ్యుజన్ లోనే వుంటాయి. అలాగే ఆ మహల్ ప్రవేశించిన పాత్రలు పెద్ద సవాళ్లు ఎదురుకావు. కామెడీ కూడా సరిగ్గా వర్క్ అవుట్ కాలేదు. దీంతో ఆడియన్స్ కి జరుగుతున్న సంఘటనలపై ఆసక్తి తగ్గుతుంది. కాకపోతే ప్రీక్లైమాక్స్ క్లైమాక్స్ సినిమాకి ఆయువు పట్టుగా నిలిచాయి. ఆ సన్నివేశాలు ఉత్కంఠభరితంగా తీర్చిదిద్దారు. ప్రభాస్ మళ్ళీ వింటేజ్ లుక్ లో చూడటం ఆయన ఫ్యాన్స్ ని ఖుషి చేస్తుంది. చాలా కాలం తర్వాత ఫన్ బాడీ లాంగ్వేజ్, ÷ట్స్, డ్యాన్సులు.. ఇలా కలర్ ఫుల్ అవతార్ లో కనిపించారు. సంజయ్ దత్ పర్సనాలిటీ ఆ క్యారెక్టర్ కి ప్లస్ అయ్యింది. కాకపోతే ఆ పాత్రని ఇంకా బలంగా రాయాల్సింది. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ తెరపై అందంగా కనిపించారు. అయి-ంతే ఆ పాత్రలు కథలో మిళితం కాలేదు. జరీనా వాహెబ్ తన అనుభవం చూపించారు. వీటీవీ గణెశిష్, సప్తగిరి, ప్రభాస్ శ్రీను, సత్య.. అక్కడక్కడ నవ్వించారు.

# టికెట్ ధరల పెంపు మెమోలు ఎలా ఇస్తారు

## ధరలు పెంచబోమని మంత్రే స్వయంగా చెప్పారుగా

## ప్రభుత్వ తీరుపై మండిపడ్డ తెలంగాణ హైకోర్టు

కొత్త సినిమాల టికెట్ ధరలను పెంచుకునేందుకు అవకాశం కృస్తూ మెమోలు జారీ చేయడంపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తెవిగా మెమోలు ఎందుకు ఇస్తున్నారని ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించిం. టికెట్ ధరలు పెంచబోమని సంబంధిత మంత్రే స్వయంగా ప్రకటించారని, అయినా కూడా ధరల పెంపునకు మెమోలు ఎందుకు ఇస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేసిం. ఎన్నిసార్లు చెప్పినా ఎందుకు మీ ఆలోచన మారడం లేదంటూ మండిపడిం. మెమో ఇచ్చే అధికారికి నిబంధనలు తెలియవా? అంటూ తీవ్ర స్వరంతో ప్రశ్నించిం. సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'ది రాజాసాబ్' సినిమా టికెట్ ధరలు పెంచుకునేందుకు అధికారులు అనుమతించిన సంగతి తెలిసిందే. గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం నుంచి ఈ నెల 11 వరకు సింగిల్ స్క్రీన్‌లలో రూ.105, మల్టీప్లెక్స్‌ల్లో రూ.132 పెంపునకు అనుమతి ఇచ్చిం. 12 నుంచి 18వ తేదీ వరకు సింగిల్ స్క్రీన్‌లలో రూ.62, మల్టీప్లెక్స్‌ల్లో రూ.89 పెంపునకు అనుమతి ఇచ్చిం. టికెట్ లాభాల్లో 20 శాతం ఫిలిం ఫెడరేషన్‌కు ఇవ్వాలని ఆదేశాలిస్తూ ఉత్తర్వులు జారీ చేసిం. ఈ నేపథ్యంలో 'రాజాసాబ్' టికెట్ ధరల పెంపును సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైం. నిబంధనలకు విరుద్ధంగా టికెట్ల ధరల పెంపునకు అనుమతిస్తున్నారని న్యాయవాది విజయ్ గోపాల్ పిటిషన్‌లో పేర్కొన్నారు. హోంశాఖ కార్యదర్శికి మెమో జారీ చేసే అధికారం లేదని ఆయన కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, హైదరాబాద్‌లో సీపీ మాత్రమే టికెట్ల ధరల పెంపు, బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వాల్సి ఉంటుందని కోర్టుకు వివరించారు.



# ఆస్కార్ రేసులో ఇండియన్ ఫిలిమ్స్

## ముందున్న కాంతారా, మహావతార్ నరసింహ





సినీ ఇండస్ట్రీలో ప్రతిష్ఠాత్మకంగా భావించే 98వ ఆస్కార్ అవార్డుల సందడి మొదలైంది. అంతర్జాతీయ వేదికపై అప్పుడే మొదలైంది. తాజాగా అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ విడుదల చేసిన 'రిమైండర్ లిస్ట్'లో భారత్ నుండి ఏకంగా నాలుగు చిత్రాలు చోటు దక్కించుకుని సంచలనం సృష్టించాయి. మొత్తం 201 చిత్రాలతో కూడిన ఈ జాబితాలో నిలిచిన సినిమాలు 'ఉత్తమ చిత్రం' కేటగిరీలో పోటీ పడేందుకు అర్హత సాధించాయి. ఇందులో రిషబ్ శెట్టి దర్శకత్వంలో వచ్చిన కన్నడ బ్లాక్ బస్టర్ 'కాంతార: ఎ లెజెండ్ చాప్టర్ 1' గ్లోబల్ స్థాయిలో తన పట్టు నిలుపుకోగా, అనుపమ్ ఖేర్ దర్శకత్వం వహించిన హిందీ చిత్రం 'తన్వి ది గ్రేట్' ఆస్కార్ రేసులో నిలిచి అందరినీ షాక్‌కి గురిచేసింది. ఇక వీటితో పాటు భారతీయ పురాణ నేపథ్యంలో వచ్చిన బహుభాషా యానిమేషన్ చిత్రం 'మహావతార్ నరసింహ', నూతన దర్శకుడు అభిషన్ జీవింత్ తెరకెక్కించిన తమిళ చిత్రం 'టూరిస్ట్ ఫ్యామిలీ' కూడా ఈ అర్హత జాబితాలో చోటు దక్కించుకున్నాయి. రాధికా ఆప్టే నటించిన 'సిస్టర్ మిడ్‌నైట్' సైతం ఈ పోటీలో ఉండటం విశేషం. మరోవైపు భారత్ నుంచి అధికారికంగా పంపబడిన నీరజ్ ఘైవాన్ చిత్రం 'హోమ్‌బౌండ్' ఇప్పటికే 'ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిల్మ్' కేటగిరీలో టాప్-15 షార్ట్‌లిస్ట్‌లో నిలిచి భారీ ఆశలు రేకెత్తిస్తోంది. ఆస్కార్ నిబంధనల ప్రకారం.. ఈ చిత్రాలన్నీ 2025లో అమెరికాలోని ప్రధాన మెట్రోపాలిటన్ ఏరియాల్లో కనీసం ఏడు రోజులు థియేటర్లలో ప్రదర్శితమై ఉండటంతో పాటు ఆస్కార్ అకాడమీ సూచించిన 'ఇన్‌క్లూజన్ స్టాండర్డ్స్' ప్రమాణాలను విజయవంతంగా పూర్తిచేశాయి. అయితే ఈ జాబితాలో ఉన్నంత మాత్రాన నామినేషన్ దక్కినట్లు కాదని, అకాడమీ సభ్యుల రహస్య ఓటింగ్ పక్రియ తర్వాతే అసలు విజేతలు ఎవరో తెలుస్తుందని గుర్తుంచుకోవాలని సినీ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు ఈ ఉత్కంఠకు తెరదించుతూ 2026 జనవరి 22న తుది నామినేషన్ల జాబితాను అకాడమీ ప్రకటించనుంది. ఇక ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులు ఎంతగానో ఎదురుచూసే 98వ ఆస్కార్ అవార్డుల ప్రధానోత్సవ వేడుక మార్చి 15న లాస్ ఏంజెల్స్‌లోని డాల్బీ థియేటర్లో వైభవంగా జరగనుంది.

# శివకార్తికేయన్ పరాశక్తి నేడు విడుదల




శివకార్తికేయన్ హీరోగా, సుధా కొంగర దర్శకత్వంలో రూపుదిద్దుకున్న భారీ బడ్జెట్ చిత్రం 'పరాశక్తి' ఎట్టకేలకు సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు తాజాగా సర్టిఫికేట్‌ను జారీ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ సినిమా 1960ల నాటి హిందీ వ్యతిరేక ఉద్యమ నేపథ్యం ఉన్నందున, తొలుత సెన్సార్ బోర్డు 23 కట్స్ సూచించినప్పటికీ, రివైజింగ్ కమిటీ పరిశీలన తర్వాత కొన్ని మార్పులతో క్లియరెన్స్ లభించింది. సుమారు 162 నిమిషాల నిడివి ఉన్న ఈ పీరియాడిక్ పొలిటికల్ డ్రామాలో శివకార్తికేయన్ కాలేజీ విద్యార్థిగా కనిపించనున్నారు. ఈ సినిమా తమిళ వెర్షన్ సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. అయితే తెలుగులో సంక్రాంతి సినిమాల రద్దీ మరియు థియేటర్ల లభ్యత తక్కువగా ఉన్న కారణంగా, తెలుగు వెర్షన్ విడుదలను జనవరి 23కి వాయిదా వేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. శ్రీలీల హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రంలో జయం రవి, అథర్వ మురళి కీలక పాత్రలు పోషించారు. సంగీత దర్శకుడు జి.వి. ప్రకాష్ కుమార్‌కు ఇది 100వ సినిమా కావడం విశేషం.

# జన నాయగన్' సినిమాకు ఊరట

## సెన్సార్ సర్టిఫజకెట్ ఇవ్వాలని మద్రాస్ హైకోర్టు ఆదేశం

విజయ్ కథానాయకుడిగా నటించిన 'జన నాయగన్' సినిమాకు ఊరట లభించింది. ఈ సినిమాకు యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్ బోర్డుకు మద్రాసు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు శుక్రవారం తీర్పు వెలువరించింది. గత డిసెంబరులో సెన్సార్ కోసం జన నాయగన్ సినిమాను పంపగా అభ్యంతరకర మైన సన్నివేశాలు తొలగించాలని, కొన్ని సంభాషణలు మ్యూట్ చేయాలని సూచించినట్లు సమాచారం. ఆ మేరకు మార్పులు చేసిన నిర్మాణ సంస్థ మళ్లీ సెన్సార్‌కు పంపగా బోర్డు నుంచి స్పందన రాలేదు. ఈ నేపథ్యంలో కేవీఎన్ ప్రొడక్షన్ తరఫున మద్రాసు హైకోర్టులో అత్యవసర పిటిషన్ దాఖలైంది. తొలుత యూ/ఏ సర్టిఫికేషన్‌కు సిఫార్సు చేసిన సెన్సార్ బోర్డు.. ఆ తర్వాత సినిమాను రివ్యూ కమిటీకి పంపిందని నిర్మాణ సంస్థ కోర్టు దృష్టికి తీసుకెళ్లింది. దీనిపై వాదనలు విన్న హైకోర్టు బుధవారం తీర్పును రిజర్వ్ చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో జనవరి 9న విడుదల కావాల్సిన ఈ సినిమా వాయిదా పడింది. తాజాగా ఈ అంశంపై హైకోర్టు సింగిల్ జడ్జి శుక్రవారం తీర్పు వెలువరించారు. సినిమాకు సర్టిఫికెట్ ఇచ్చిన తర్వాత మళ్లీ రివ్యూ కమిటీకి పంపాల్సిన అవసరం ఏంటని న్యాయమూర్తి ప్రశ్నించారు. ముందుగా ఇస్తామన్న యూ/ఏ సర్టిఫికెట్ తక్షణమే ఇవ్వాలంటూ ఆదేశాలు జారీ చేశారు. కాగా.. సింగిల్ జడ్జి తీర్పుపై సెన్సార్ బోర్డు అప్పీల్ చేసింది. మద్రాసు హైకోర్టు చీఫ్ జస్టిస్ ధర్మాసనం ముందు అత్యవసర విచారణ కోసం రిట్ పిటిషన్ దాఖలు చేసింది. అయితే, తాజా తీర్పుతో 'జననాయగన్' విడుదలకు లైన్ క్లియర్ అయ్యింది. ఈ క్రమంలోనే సంక్రాంతి కానుకగా జనవరి 14న విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోన్నట్లు సమాచారం.



## యాక్షన్ మోడల్‌లో సమంత సూపర్బ్

చూస్తా ఉండండి.. మా ఇంటి బంగారం మీ అందరితో కలిసిపోతుంది..' అంటూనే ఫుల్ యాక్షన్ మోడ్‌లో అదరగొడుతున్నారు సమంత. ఆమె ప్రధానపాత్రలో నందిని రెడ్డి తెరకెక్కిస్తోన్న చిత్రం 'మా ఇంటి బంగారం'. తాజాగా ఈ సినిమా టీజర్ ట్రైలర్‌ను విడుదల చేశారు. సమంత అమాయకంగా కనిపిస్తూనే యాక్షన్ సన్నివేశాల్లో తనదైన శైలిలో నటించారు. 1980ల నేపథ్యంలో సాగే క్రైమ్ థ్రిల్లర్ కథతో రూపొందుతున్నట్లు ఈ వీడియో ఆధారంగా తెలుస్తోంది. ఇందులో సమంతతో పాటు బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య కీలకపాత్రలో నటిస్తున్నారు.

Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA